# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక

సంపుటి : 01   సంచిక : 260 ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజిలు : 08, ఆదివారం 02-11-2025   సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





అభివృద్ధి, సంక్షేమం
రెండు కళ్లలా ముందుకెళ్తున్నాం




మంత్రి కొల్లు రవీంద్ర గొప్ప మనసు..
దత్తతకు యానాది కుటుంబాలు

## ఇదెక్కడి న్యాయం?.. ట్రంప్‌పై విరుచుకుపడ్డ కమలా హారిస్

అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో ధ్వజమెతతారు.



అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో ధ్వజమెతతారు. అధ్యక్ష భవనం వైట్‌హౌజ్‌లో భారీ వ్యయంతో బాల్‌రూమ్ నిర్మించాలన్న ప్రణాళికను ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. మిగతా 2లో

## ఉషకు మతం మారే యోచన లేదు : జేడీ వాన్స్

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన సతీమణి ఉష వాన్స్ మతం గురించి చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం రేగింది.



వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన సతీమణి ఉష వాన్స్ మతం గురించి చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం రేగింది. దీంతో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలు రోత పుట్టిస్తున్నాయన్నారు. మిగతా 2లో

## రేవంత్.. తుపాకీ వెంకట్రావులా మభ్యపెడుతుండు



- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తుపాకీ వెంకట్రావులా మభ్యపెడుతున్నాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సెటైర్లు వేశారు.
- పక్కా మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూర్ఖపు మాటలు మానుకోవాలని అన్నారు.
- బీజేపీ తో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కైందని.. అందుకే మంత్రులు భారీ ఎత్తున అవినీతి పాల్పడుతున్నా కమలనాధులు అసలు నోరెత్తడం లేదని కామెంట్ చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి తుపాకీ వెంకట్రావులా మిగతా 2లో

## దేవుడి పేరుతో వైఎస్సార్సీపీ నేతలపై రాజకీయ కక్ష సాధింపు

### కల్తీ నెయ్యి కేసుతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ షురూ

తుఫాన్‌లో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడంలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం తిరుమల కల్తీ లడ్డు పేరుతో మరోసారి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేవుడి పేరుతో టీడీపీ నేతలు చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఆ దేవుడు, ప్రజలు కూడా క్షమించరని హెచ్చరించారు



తుఫాన్‌లో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడంలో విఫలమైన చంద్రబాబు మిగతా 2లో

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

### తొక్కిసలాట ఘటనపై మంత్రి లోకేష్ విచారం

కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట

ఏకాదశి పర్వదినాన జరిగిన ఘటనలో పలువురు భక్తులు మృతి

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్ మిగతా 2లో



## మరో పదేళ్లు రక్షణ బంధం



- కొత్త రక్షణ ఒప్పందం కుదుర్చుకున్న భారత్- అమెరికా
- కౌలాలంపూర్‌లో రాజ్‌నాథ్, పీట్ హెగ్సెత్ సంతకాలు
- రక్షణ రంగంలో సహకారాన్ని పొడిగించుకునేందుకు భారత్-అమెరికా కొత్త రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి.

న్యూఢిల్లీ: రక్షణ రంగంలో సహకారాన్ని పొడిగించుకునేందుకు మిగతా 2లో

## తెలంగాణ ధనిక రాష్ట్రం అని వదిలేస్తే కుదరదు

- చనిపోతే పోటీలో నిలబెట్టవద్దనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కిందని విమర్శ
- పీజేఆర్ చనిపోతే బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టిందని ఆగ్రహం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలన్న ముఖ్యమంత్రి
- ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకోమన్న రేవంత్ రెడ్డి
- మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.
- క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.
- ప్రాణనష్టం, పంటనష్టం, పశుసంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోండని చెప్పారు.
- ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.
- తెలంగాణ ధనిక రాష్ట్రం అని వదిలేస్తే కుదరదు, మంత్రులు, కలెక్టర్లు నివేదికలు రెడీ చేయాలని అన్నారు.
- ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు.
- తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది.

### ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది
### కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా
### మొంథా తుపాను కారణంగా 12 జిల్లాల్లో తీవ్ర నష్టం
### వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు సీఎంకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం హన్మకొండ కలెక్టరేట్ వేదికగా అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మిగతా 2లో

## రేవంత్ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీశాయి

భారత సైనికులను అవమానిస్తారా?
మన సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ అవమానించారన్న బండి
ఉగ్రవాదంపై మోదీ చర్యలను ప్రస్తావించిన బండి సంజయ్
సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
జూబ్లీహిల్స్ ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.




జూబ్లీహిల్స్ ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.పాకిస్తాన్ పేరు ప్రస్తావిస్తూ సీఎం చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన పాకిస్తాన్ మనపై దాడి చేసింది, కానీ మిగతా 2లో

## కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు



- శ్రీకాకుళం కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై స్పందించిన మంత్రి ఆనం
- వెంకటేశ్వర ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలో లేదని స్పష్టీకరణ

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఇప్పటి వరకు మొత్తం 10 మంది భక్తులు మృతి చెందినట్లుగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్ఘటనలో గాయపడిన వారికి మిగతా 2లో

## తుపాను బాధితులందరికీ న్యాయం చేయాలి

- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు రూపొందించండి
- తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి.. అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలు
- కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాంత్వన కలిగించి, న్యాయం చేయాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా అధికారులను ఆదేశించారు.
- పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.
- ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు.
- పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.
- సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు.
- ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశామని, ఇది సముద్రపు కోతను నిలువరించగలిగిందన్నారు.

### తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక చేబట్టాలి
### పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితిపై ఆరా
### తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసింది: పవన్



కాకినాడ జిల్లా పరిధిలో మొంథా

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. '9 మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. ఈ ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.

తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సాంత్వన కలిగించి, న్యాయం చేయాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, మిగతా 2లో

## పోలీసులు అందుబాటులోకి రాలేదు.. అందువల్లే..



- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తీవ్ర విషాదంచోటు చేసుకుంది.
- 10 మంది మృతి చెందగా 20 మందికి పైగా గాయాలయ్యాయి.
- దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే ఘటనా స్థలాన్ని మాజీ మంత్రి అప్పలరాజు పరిశీలించారు.

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తీవ్ర విషాదంచోటు చేసుకుంది. 10 మంది మృతి చెందగా మిగతా 2లో

## ఇదెక్కడి న్యాయం?.. ట్రంప్‌పై విరుచుకుపడ్డ కమలా హారిస్

పిల్లల ప్రాణాలకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోని ఈ చర్యను అసహ్యకరమైందిగా పేర్కొంటూ ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. జాన్ స్టీవర్ట్ నిర్వహించిన ది విక్లీ షో పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్న హారిస్ ఈ అంశంపై మాట్లాడుతూ ఊగిపోయారు. "ఆ మనిషి తన ధనిక మిత్రుల కోసమే బాల్‌రూమ్ నిర్మిలించాలనుకుంటున్నారు. ప్రభుత్వం షట్‌డౌన్ సమయంలో తీసుకోవాల్సిన నిర్ణయమేనా ఇది?. అసలు ఆ మనిషి ప్రజల గురించి పట్టించుకోరా? సిగ్గుందా??.. అమెరికాలో పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార సహాయం నిలిచిపోయే పరిస్థితిలో ఉంది. ఆకలితో మరణాలు సంభవించే పరిస్థితి నెలకొంది. మరి ఆ చిన్నారుల పరిస్థితి ఏంటి?.. వాళ్ల గురించి ఆ మనిషి కనీసం ఆలోచించరా? అంటూ ఆగ్రహంతో కమలా హారిస్ ఊగిపోయారు. వ్యవస్థను కదిలించడం వేరు, దాన్ని నాశనం చేయడం వేరు. ప్రజలు ఆకలితో బాధపడుతున్న సమయంలో ఈ విధమైన ప్రాజెక్టులు అసహ్యకరమైనవి అని అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లలు ఆకలితో బాధపడుతున్న సమయంలో స్నాప్ బెనిఫిట్స్ ముగియబోతున్నాయి. కానీ అధ్యక్షుడు బాల్‌రూమ్ నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు. ఇది అమానవీయం అని కమలా హారిస్ తేల్చేశారు. స్నాప్ అంటే ఇది అమెరికా ప్రభుత్వం నిర్వహించే ఆహార సహాయ కార్యక్రమం, దీని ద్వారా అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఫుడ్ స్టాంప్స్ లేదంటే కార్డుల ద్వారా నెలకు కొన్ని డాలర్లు అందిస్తారు.

## ఉషకు మతం మారే యోచన లేదు : జేడీ వాన్స్

తన మతాంతర వివాహం తన వ్యక్తిగత విషయమని, అయినప్పటికీ తాను పబ్లిక్ ఫిగర్‌ను కావడం వల్ల విమర్శలను పట్టించుకోకుండా ఉండలేనని తెలిపారు.ఉష క్రిస్టియన్ మతస్థురాలు కాదని, మతం మారే యోచన లేదని స్పష్టం చేశారు. జేడీ వాన్స్ ఇటీవల మిసిసిపిలో టర్నింగ్ పాయింట్ యూఎస్‌ఏ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందువుగా ఉన్న తన భార్య ఏదో ఒకరోజు క్రైస్తవంలోకి మారొచ్చని వ్యాఖ్యానించారు. దీనిపై విమర్శలు వచ్చాయి.

## రేవంత్.. తుపాకీ వెంకట్రావులా మభ్యపెడుతుండు

మభ్యపెడుతున్నాడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సెటైర్లు వేశారు.జూబ్లీహిల్స్‌లో ప్రచారంలో పాల్గొన్న ఇయన మీడియాతో మాట్లాడుతూ.. పక్కా మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూర్ఖపు మాటలు మానుకోవాలని అన్నారు. బీజేపీ తో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కైందని.. అందుకే మంత్రులు భారీ ఎత్తున అవినీతి పాల్పడుతున్నా కమలనాథులు అసలు నోరెత్తడం లేదని కామెంట్ చేశారు.రేవంత్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిందని, హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసేవారు నిండా మునిగారని అన్నారు. మరోవైపు రియల్ ఎస్టేట్ కుప్పకూలి ఆర్థికంగా అంతా కుదేలయ్యారని ఫైర్ అయ్యారు. చివరకు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసే నాథుడే లేదని.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దైందని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు.

## మరో పదేళ్లు రక్షణ బంధం

భారత్- అమెరికా కొత్త రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 'యూఎస్-ఇండియా మేజర్ డిఫెన్స్ పార్టనర్‌షిప్'పై కౌలాలంపూర్‌లో ఇరు దేశాల రక్షణ మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, పీట్ హెగ్సెత్ శుక్రవారం సంతకాలు చేశారు. అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియా నేషన్స్ (ఏషియాన్) సమావేశాల్లో భాగంగా రాజ్‌నాథ్, హెగ్సెత్ రక్షణ ఒప్పందంపై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య 2015లో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం ఈ ఏడాదితో ముగుస్తుండటంతో దాని స్థానంలో మరో పదేళ్ల కాలానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం భారత్‌ను అమెరికా తన ప్రధాన రక్షణ భాగస్వామిగా గుర్తిస్తుంది. దీంతో ఆ దేశం నుంచి కీలకమైన రక్షణ సాంకేతికతోపాటు ఆయుధాల దిగుమతులకు మార్గం సుగమం అవుతుంది. రెండు దేశాల సైన్యాల మధ్య సమాచార మార్పిడి, కీలక నిఘా సమాచారం ఇచ్చిపుచ్చుకుంటాయి.

### రక్షణ బంధం ద్విగుణీకృతం

తాజా ఒప్పందంతో భారత్- అమెరికా మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతుందని రాజ్‌నాథ్‌సింగ్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. 'భారత్‌-అమెరికా రక్షణ సంబంధాలకు ఈ డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ విధానపరంగా విస్తృతమైన మార్గదర్శనం చేస్తుంది. రెండు దేశాల మధ్య పెరుగుతున్న రక్షణ సహకారానికి ఈ ఒప్పందం ఉదాహరణ. హెగ్సెత్‌తో చర్చలు ఫలవంతం అయ్యాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ సహకారం ప్రధానమైనది'అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రాంతీయ స్థిరత్వానికి మూలస్తంభం లాంటిదని హెగ్సెత్ తెలిపారు. సమాచార మార్పిడి, సాంకేతిక సహకారం విషయంలో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని చెప్పారు. ఈ ఒప్పందం భారత్%-%అమెరికా రక్షణ సంబంధాల్లో కొత్త అధ్యాయమని భారత ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్), అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ సంయుక్తంగా భారత్‌లో ఎఫ్‌414 జెట్ ఇంజన్ల ఉత్పత్తి చేసే ప్రతిపాదనలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగిందని వెల్లడించింది. రక్షణ రంగంలో సహకారంపై ఈ రెండు దేశాల మధ్య ఇప్పటికే పలు ఒప్పందాలు ఉన్నాయి. 2016లో 'లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమోరాండమ్ ఆఫ్ అగ్రిమెంట్', 2018లో కమ్యూనికేషన్స్ కంపాటిబిలిటీ అండ్ సెక్యూరిటీ అగ్రిమెంట్, 2020లో బేసిక్ ఎక్స్ఛేంజ్ అండ్ కోఆపరేషన్ అగ్రిమెంట్ చేసుకున్నారు.

## కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు

మెరుగైన వైద్యం అందజేస్తున్నామని తెలిపారు. కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి రాదని.. ప్రైవేటు ఆలయమని అన్నారు. అయినా, ప్రైవేటు ఆలయాల్లో కూడా భద్రతపై ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. పర్వదినాల్లో జాగ్రత్త చర్యలపై సూచనలు చేస్తున్నామని అన్నారు. కానీ, ప్రైవేటు ఆలయాలు తమకు కనీస సమాచారం ఇవ్వడం లేదని తెలిపారు. ఆలయం కెపాసిటీ 5 వేలు మాత్రమేనని.. ఇవాళ కార్తీక ఏకాదశి కావడంతో 25 వేల మంది భక్తులు రావడంతోనే తొక్కిసలాట చోటుచేసుకుందని మంత్రి ఆనం తెలిపారు.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఈ ఘటన పూర్తిగా ఆలయ నిర్వాహకుల వైఫల్యం వల్లే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. సదరు ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలోనిది కాదని, అది ఒక ప్రైవేట్ దేవాలయమని కీలక విషయాలు వెల్లడించారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, "కాశీబుగ్గలోని వెంకటేశ్వర ఆలయాన్ని హరిముకుంద్‌పండా అనే వ్యక్తి తన సొంత నిధులతో, తనకు చెందిన 12 ఎకరాల స్థలంలో నిర్మించారు. ఈ ఆలయం ప్రభుత్వ నిర్వహణలో కానీ, దేవాదాయ శాఖ ఆధీనంలో కానీ లేదు. ఇది పూర్తిగా ఒక ప్రైవేట్ వ్యవహారం" అని వివరించారు.

## పోలీసులు అందుబాటులోకి రాలేదు.. అందువల్లే..

20 మందికి పైగా గాయాలయ్యాయి.దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే ఘటనా స్థలాన్ని మాజీ మంత్రి అప్పలరాజు పరిశీలించారు. పోలీసులు అందుబాటులో లేకపోవడం వల్లే ఘటన జరిగిందన్నారు. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చారని తెలిపారు. తన ఇంటికి కొద్దిపాటి దూరంలోనే ఘటన జరిగిందని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన తర్వాత వైసీపీ కౌన్సిలర్‌తో పాటు కొంతమంది మీడియావాళ్లు స్థానిక ఎస్పీకి సమాచారం అందించారని తెలిపారు. భక్తులు చాలా మంది వచ్చారని, కంట్రోల్ చేయలని చెప్పినట్లు ఎవరూ స్పందించలేదని అప్పలరాజు పేర్కొన్నారు.కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ప్రతి శనివారం 10 నుంచి 15 వేల మంది భక్తులు వస్తుంటారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. ఈ విషయం పోలీసుల నోటీసుల్లో ఉన్నదేనని ఆయన తెలిపారు. ఏకదశి సందర్భంగా దాదాపు లక్ష వరకు భక్తులు తరలిరావడం జరిగిందన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకెళ్తున్నాం

ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని గడచిన 22 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడతాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తన నివాసంలో రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిలతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ...బి ఆర్ ఎస్ తన పదేళ్ల పాలనలో భవిష్యత్తులో కోలుకోలేనివిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ఊహకు అందని రీతిలో విధ్వంసం సృష్టించింది. అయినా కూడా ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్దితిగతులను మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ 22 నెలల్లోనే తెలంగాణలోని ప్రతి పౌరుని హృదయాలలో ఒక స్దానాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం సంపాదించుకుంది.

## మంత్రి కొల్లు రవీంద్ర గొప్ప మనసు.. దత్తతకు యానాది కుటుంబాలు

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వం ప్రకటించిన పీ4 కార్యక్రమం లక్ష్యమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.మచిలీపట్నం రూరల్ మండలం పెద్దపట్నం లో పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అక్కడ నివాసం ఉంటున్న యానాది కుటుంబాల ను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. యానాది కుటుంబాల స్థితిగతుల్ని చూసి చలించిపోయినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైనా ఇంకా తిండికి, బట్టకు, నిలువ నీడ కోసం ప్రజలు కష్టాలు పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు గుర్తింపు కార్డులు లేవని, సంక్షేమ పథకాలు అందడం లేదని యానాది కుటుంబాలు చెప్పడంతో తక్షణమే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# తెలంగాణ ధనిక రాష్ట్రం అని వదిలేస్తే కుదరదు

క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాణనష్టం, పంటనష్టం, పశుసంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోండని చెప్పారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని వదిలేస్తే కుదరదు, మంత్రులు, కలెక్టర్లు నివేదికలు రెడీ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు.తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలి. కేంద్రం నిధుల విషయంలో అలసత్వం వద్దు. తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించండి. సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయి. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు. పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దు.. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాలి. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి. వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ.5 లక్షలు పరిహారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ఇందుకు సంబధించి వివరాలు సేకరించండి.. పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలి.. ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలి.ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలి. ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దు. క్షేత్రస్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలి. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైంది. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. అధికారులు నిర్లక్ష్యం వదలండి క్షేత్రస్థాయికి వెళ్లండి.. కలెక్టర్లు కూడా ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించారు. హన్మకొండలోని సమ్మయ్యనగర్, కాపువడా, వరంగల్ లోని పోతన నగర్ లో వరద బాధితుల ప్రాంతాలను పరిశీలించారు.బాధితులతో మాట్లాడారు. ఆదుకుంటామని తెలిపారు. మొంథా తుఫాన్ దాటికి వరంగల్ నగరం అతలాకుతలం అయ్యింది. రెండు రోజుల పాటు వరద ముంచెత్తింది. గోపాలపురం చెరువు తెగడంతో వరద పోటెత్తింది. పలు కాలనీలను ముంచెత్తడంతో పాటు సామాగ్రి అంతా దెబ్బతింది. వరంగల్ నగరం పరిధిలోని ఈ ప్రాంతాలను పరిశీలించేందుకు శుక్రవారం వచ్చిన సీఎం సుడిగాలి పర్యటన జరిపారు. మూడు కాలనీలను పరిశీలించారు. సీఎం రాక సందర్భంగా ముందుగానే అధికారులు ఏర్పాట్లను చేశారు. వరద బాధితులతో మాట్లాడించారు. జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి సీఎం వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు.సీఎం నగరానికి రావడంతో నగర సీపీ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరం పరిధిలో సీఎం పర్యటించిన ప్రాంతాల్లో ముందుగానే ట్రాఫిక్ ను నిలిపివేశారు. ఆ ప్రాంతాలకు వాహనాలు వెళ్లకుండా బందోబస్తు చేశారు. సీఎం వచ్చి వెళ్లే దారిలో ప్రధాన రహదారుల వెంట అరగంట పాటు ట్రాఫిక్ ను నిలిపివేయడం వల్ల ఇబ్బందులు పడ్డారు. సీఎం, మంత్రులు పర్యటించిన అనంతరం అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష చేశారు. వరద బాధితులను ఆదుకునే విధంగా దిశ నిర్దేశం చేశారు. సీఎం పర్యటన సందర్భంగా బాధితులకు తగిన సహాయం అందుతుందని ఎదురు చూస్తున్నారు. వరద వల్ల నష్టపోయిన బాధితులు మాత్రం ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో పోటీ పెట్టకూడదనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆరోపించారు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గతంలో పీజేఆర్ మరణించినప్పుడు బీఆర్ఎస్ దుర్మార్గంగా వారి అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత పీజేఆర్‌దేనని కొనియాడారు. అలాంటి పీజేఆర్‌పై పోటీకి దింపిన బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో కూడా సెంటిమెంట్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా ఈ ప్రాంతానికి వచ్చారా అని నిలదీశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే వారికి వాతలు పెట్టాలని ఓటర్లకు సూచించారు. నవీన్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని హామీ ఇచ్చారు.'మొంథా' తుపాను కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై సమగ్ర నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్ద ఉన్న సమాచారాన్ని కూడా కలెక్టర్లకు అందజేయాలని సూచించారు.అన్ని నివేదికలను క్రోడీకరించి నిర్దిష్ట నమూనాలో కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని ఆయన అన్నారు. తుపాను నష్టాల నేపథ్యంలో కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి కృషి చేయాలని, ఈ విషయంలో అధికారులు అలసత్వం వహించకూడదని ఆదేశించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమైనప్పటికీ, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వదులుకునే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం అందజేస్తుందని ప్రకటిచారు.

# తుపాను బాధితులందరికీ న్యాయం చేయాలి

ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్‌ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు.

తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు

ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశామని, ఇది సముద్రపు కోతను నిలువరించగలిగిందన్నారు. మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుందని, తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలన్నారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు.పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్‌ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు.కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ షాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు.

# దేవుడి పేరుతో వైఎస్సార్సీపీ నేతలపై రాజకీయ కక్ష సాధింపు

ప్రభుత్వం తిరుమల కల్తీ లడ్డు పేరుతో మరోసారి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... దేవుడి పేరుతో టీడీపీ నేతలు చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఆ దేవుడు, ప్రజలు కూడా క్షమించరని హెచ్చరించారు.లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు అసత్య ఆరోపణలపై సమగ్రమైన విచారణ జరిపించాలని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దేశ సర్వోన్నత న్యాయస్థాన్ని ఆశ్రయిస్తే... సుప్రీం కోర్టు అడిగిన ప్రశ్నలను ఇప్పటికీ చంద్రబాబు బదులివ్వలేదని అంబటి స్పష్టం చేశారు. కేవలం వైఎస్సార్సీపీ నేతలపై కక్ష సాధింపు కోసం దేవుడిని కూడా వాడుకోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు.. పర్చేజింగ్ కమిటీలో ఉన్న కొలుసు పార్థసారథి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు సభ్యులుగా ఉన్నా.. ఎల్లో మీడియా వారి పేర్లు ఎందుకు ప్రస్తావించడం లేదని నిలదీశారు. దేవుడ్ని అడ్డం పెట్టుకుని చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న నీచమైన, కక్ష రాజకీయాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్..

గడిచిన రెండు, మూడు రోజులుగా తుపాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిని రాష్ట్రంలో రైతులు తీవ్ర వేదనలో ఉన్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసి, దానిలో కిక్ బ్యాగ్స్ ద్వారా కోట్లాది రూపాయలు ఆర్జించాలని తండ్రీకొడుకులు వేదన రాష్ట్రంలో ఉంటే... వీటిని ఏదో ఒక విధంగా చంద్రబాబు డైవర్ట్ చేయాలని చూస్తున్నారు. అందులో భాగమే చిన్నప్పన్న అరెస్టు. ఈ అరెస్టు ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యులైన వైవీ సుబ్బారెడ్డి మీద బురజ జల్లే కార్యక్రమం ఉధృతం చేస్తున్నారు. సిట్‌ను నడిపిస్తున్న ఎల్లో మీడియాలో కథనాలు చూస్తే... సుబ్బారెడ్డి గారెపై బురద జల్లే ప్రయత్నం జరుగుతోంది. చంద్రబాబు చేష్టల వల్ల ప్రపంచవ్యాప్తంగా హిందూవులు తీవ్రంగా బాధపడుతున్నారు.చంద్రబాబు తిరుపతి లడ్డూలో పంది, పశు కొవ్వు కలిసిన నెయ్యితో తయారు చేశారన్న అసత్యమైన ఆరోపణ చేశారు. అది కోట్లాది మంది భక్తులు తిన్నారని కూడా చెప్పాడు. ఇది ఆధారాల్లేని అపవాదు. దీని మీద వైయస్సార్సీపీ పార్లమెంటరీ నాయకుడు వై వీ సుబ్బారెడ్డి దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు అనేకమైన కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధారాలు లేకుండా లడ్డూ ప్రసాదం కల్తీ అయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలా చెబుతారు అని అడిగింది. అంతే కాకుండా లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ అయిందా ? లేదా? తేల్చండి అని కూడా చెప్పింది. మరోవైపు అప్పటి ఈవో శ్యామలరావు మాట్లాడుతూ నెయ్యిని ఎన్ డీ బీ ల్యాబ్ కు పంపించాం. వారు వనస్పతిలాంటిది కలిసిందని సర్టిఫై చేస్తూ... కింద ఇది కొన్ని సందర్భాలలో అవాస్తవం కూడా కావచ్చు. పశువులు తినే మేత, ట్రైమింగ్స్ మీద ఆధారపడి ఉంటుంది.. అని రాసిన డిస్ క్లైమర్ కూడా మీడియాకు చదివి వినిపించారు. ఆ నెయ్యిని వాడలేదు, వెనక్కి తిరిగి పంపించామని చెప్పారు. చంద్రబాబు గారు మాత్రం కేవలం రాజకీయ దురద్దేశ్యంతో ఆ నెయ్యి వాడారని... కల్తీ జరిగిందని చెప్పారు. ఈవో ఒక మాట, చంద్రబాబు మరో మాట ఎలా చెబుతారు? ఎన్ డీ బీ ల్యాబ్ ఒక్కటే ఉందా? సెకెండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని కూడా సుప్రీం కోర్టు ప్రశ్నించింది. మొత్తంగా నెయ్యిలో కల్తీ కలిసిందా ? లేదా? అన్నది తేల్చండి అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. కానీ చంద్రబాబు మాత్రం బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు మరణించడంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మరణించినవారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏకాదశి రోజున ఇంతటి తీవ్ర విషాద ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. కాసేపట్లో ఆయన కాశీబుగ్గకు వెళ్లి.. అక్కడి పరిస్థితిని స్వయంగా సమీక్షించనున్నారు. కాగా.. మధ్యప్రదేశ్ లోని భోపాల్ పర్యటనలో ఉన్న జిల్లా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు విషయం తెలిసిన వెంటనే అక్కడి నుంచి బయల్దేరారు.కాగా.. తొక్కిసలాటలో గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. ఆలయం మొదటి అంతస్తులో ఉండటం, 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ ఊడిపడటంతో ప్రమాదం జరిగినట్లుగా మంత్రి తెలిపారు. మృతుల్లో మహిళా భక్తులు ఎక్కువగా ఉండటం బాధాకరమన్నారు.శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన తీవ్ర విషాదం చోటుచేసుకుంది. భక్తుల రద్దీ కారణంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. ఈ దురదృష్టకర ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏకాదశి రోజున ఇలాంటి ఘోరం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు.ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే తాను జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషతో ఫోన్‌లో మాట్లాడినట్లు లోకేశ్ తెలిపారు. బాధితులకు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని, గాయపడిన వారికి అన్ని విధాలా నాణ్యమైన చికిత్స అందిస్తున్నామని స్పష్టం చేశారు."కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు. పవిత్రమైన ఏకాదశి నాడు ఇలాంటి విషాదం నెలకొనడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలలో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకుండా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా ఒకసారి నిషేధం విధించారని ఆయన వాదించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కువగా శాంతిభద్రతల పరిస్థితి తలెత్తడానికి బీజేపీ-ఆర్ఎస్ఎస్ కారణమని తాను భావిస్తున్నట్టు చెప్పారు. పటేల్ హయాంలో నిషేధం విధిస్తే 2024లో బీజేపీ ప్రభుత్వం ఆ నిషేధాన్ని ఎత్తివేసిందని, ఇప్పుడు మళ్లీ ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించాలని అన్నారు. కశ్మీర్ మొత్తాన్ని దేశంలో కలపాలని సర్దార్ పటేల్ కోరుకున్నారని, అందుకు అప్పటి ప్రధాని నెహ్రూ నిరాకరించారని మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన పరిస్థితిని ఆర్ఎస్ఎస్ సృష్టించిందని ఆ లేఖలో పటేల్ పేర్కొన్నట్టు తెలిపారు.

# రేవంత్ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీశాయి




భారత్ స్పందించలేదు అని చెప్పి దేశ గౌరవాన్ని దెబ్బతీశారు.సీఎం వ్యాఖ్యలు పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకే అవమానం. భారతదేశంలోని ప్రతి వీధి మన జవాన్ల సాహసంపై గర్వంతో నిండింది. ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది.. ఇది ఉగ్రవాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కఠిన చర్యకు ప్రతీక. భారత ప్రజలకు, దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పాకిస్థాన్ గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని, సైనికుల ధైర్యసాహసాలను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఉద్దేశించి రేవంత్ రెడ్డి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మనపై దాడి చేసినా భారత్ స్పందించలేదన్న అర్థం వచ్చేలా సీఎం మాట్లాడారని బండి సంజయ్ ఆరోపించారు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన వ్యాఖ్యలు పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకు అవమానం" అని బండి సంజయ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.ప్రతి భారతీయుడు మన జవాన్ల సాహసం పట్ల గర్వపడుతున్నాడని ఆయన తెలిపారు. "ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఇది ఉగ్రవాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న కఠిన చర్యలకు ప్రతీక. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు, భారత ప్రజలకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి," అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## సోషల్ మీడియాపై పోలీస్ ప్రత్యేక దృష్టి

ఎస్పీ వి హర్షవర్ధన్ ఆదేశాల మేరకు

పుల్లలచెరువు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ సోషల్ మీడియాకి ముందు జాగ్రత్త నోటీసులు జారీ చేశారు




**పుల్లల చెరువు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** వాట్సప్ గ్రూపుల్లో అసభ్యత పదజాలతో వాట్సఅప్ గ్రూపులో చర్చలు జరిగితే నష్టపరమైన చర్యలు తప్పవని పుల్లలచెరువు ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ తెలియజేశారు.జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ ఆదేశాల మేరకు సోషల్ మీడియాపై పోలీస్ వ్యవస్థ ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. పుల్లలచెరువు సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ సంబంధించిన అడ్మిన్ లకు శనివారం ఎస్ ఐ ఎల్ సంపత్ కుమార్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఎల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వాట్సప్ గ్రూపుల్లో కుల బేదాలు గాని, రాజకీయ సమావేశాలు గాని, వర్గ పోరాటం గాని, అసభ్యత పదజాలంతో, ప్రజలకు ఇబ్బంది కలిగేలా చర్చలు జరిపితే పోలీస్ చర్యలు తప్పవని పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఎల్ సంపత్ కుమార్ సోషల్ మీడియా అడ్మిన్ లనూ ముందు జాగ్రత్తగా హెచ్చరించారు. ఇకమీదట ఎవరైనా కానీ సమావేశంలో మెసేజ్లు పెట్టేటప్పుడు ఆలోచించి పెట్టండి మీరు పెట్టే ఒక్కో పోస్ట్ వలన గ్రూప్ అడ్మిన్ లు ఇబ్బందులు పడతారు దయచేసి ఆలోచించి మెసేజ్లు సమూహంలో పంపించండి అని పుల్లల చెరువు అఖండ భూమి గ్రూప్ అడ్మిన్ నాసర్ వలి మనవి చేశారు.

## కోనసీమ, కాకినాడ జిల్లాలకు సంబంధించి కౌమార దశ బాలికలకు ఆత్మరక్షణ విద్యా బోధన





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ ఆత్మరక్షణ శిక్షణ తరగతులు కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఇంచార్జ్ తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో నవంబర్ ఒకటవ తేదీ శనివారం నుండి జగ్గంపేట గవర్నమెంట్ హై స్కూల్ హైస్కూల్ హెచ్ఎం రంగ ,పి.ఈ.టి.నాగమణి, రామవరం హెచ్ఎం కే నాగరాజుఎం రాఘవ్, గొల్లగుంట హెచ్ఎం ధర్మరాజు, పి ఈ టి కరీముద్దీన్ కళ్యాణి జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రెండు జిల్లాల్లో స్కూల్స్ అన్నీ ట్రైనర్స్ ఆత్మరక్షణ శిక్షణ తరగతులు చెప్పడానికి వెళ్లి ఉన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ జరుగును ఆడపిల్లలకు ఆత్మ రక్షణకు ప్రభుత్వం ఆడపిల్లలకి నేర్పించడం కోసం సర్వ శిక్ష అభియాన్ ద్వారా జరుగుచున్నది. ఆడపిల్లలు ఇప్పుడు జరుగుతున్న ఆడపిల్లల మీద జరుగుతున్న వివిధ రకాలైన లైంగిక దాడులు, భౌతిక దాడులు తగ్గించడం కోసం ఆడపిల్లలు నేర్చుకొని ఎవరినైనా తిరుగు దాడి చేయడానికి తిరిగి తప్పించుకోవడానికి నేర్పడం జరుగుతుంది. ప్రభుత్వంరాష్ట్రమంతా ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని కోచ్ టీవీ వి రమణ తెలియజేశారు.

## ఆపదను అడ్డుకున్నారు సమర్ధతను చాటుకున్నారు

సేవలో అధికార యంత్రాంగం కృషి భేష్....

ఎమ్మెల్యేనరేంద్ర వర్మ



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మొందా తుఫాను ప్రభావంతో బాపట్ల ప్రాంతంలో పంట పొలాల రైతులను నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల ప్రాంతంలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎస్పీ ఉమామహేశ్వర్ సారధ్యంలో అధికారులు ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించి తుఫాను బీభత్యాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నారని కొనియాడారు. తుఫానుతో తల్లడిల్లి పోయిన ప్రజానీకానికి కొండంత ధైర్యాన్ని ఇస్తూ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అనేక రాత్రులు జాగారం చేసి ఆదుకున్న సందర్భాలు కలెక్టర్ సమర్థతకు నిలువుటద్దంగా నిలిచాయని నరేంద్ర వర్మ అన్నారు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎన్నో ఇబ్బందులకు గురయ్యే తీర ప్రాంత గ్రామాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం ఇచ్చిన భరోసాతో తుఫాను ముప్పు నుండి బయటపడ్డారని అన్నారు. బాపట్ల ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు నాయకులు ప్రజలకు నిరుపమాన సేవలు అందించడంలో ఒక వేదికగా నిలిచారని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించేలా చేశాయని నరేంద్ర వర్మ అన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, తుపాన్ బాధిత మహిళలకు చీరలు పంపిణీ




**నాతవరం నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో శనివారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, తుపాన్ బాధిత మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మొంథా తుపాన్ సమయంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా విశేష కృషి చేసిన పారిశుధ్య కార్మికులకు తమ వంతుగా ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే తుపాన్ కారణంగా అవస్థలు పడుతున్న పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు. పేదలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వివరించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, వర్రే నరసింహ, మల్లాటి శ్రీను, గుడివాడ అశ్విన్ కుమార్, గుడివాడ కృష్ణ, మాకిరెడ్డి వెంకటరమణ, సింగంపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**పుల్లల చెరువు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని సచివాలయాల సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పుల్లలచెరువు మండల కేంద్రంలో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఏరిక్షన్ బాబు ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్. ఎన్టీఆర్ భరోస పింఛన్ పంపిణి చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ప్రజల సంతోషం, సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తోందో చెప్పడానికి పింఛన్ల పంపిణీయే నిదర్శనమని, కేవలం 20 నెలల్లో రూ.55వేలకోట్లను పింఛన్ల రూపంలో పేద, మధ్య తరగతి వర్గాలకు అందించిన ఘనత చంద్రబాబుదని తెలిపారు. శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి పట్టణంలోని , మండల పరిధిలోన పేదలసేవలో పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక్రమలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినరు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గజ్వల్లి భాస్కరరావు. నీటి సంఘ అధ్యక్షులు కుమార్. ఇదేమ్మ కూటమి ప్రభుత్వ నాయకులు పింఛన్ దారులు పాల్గొన్నారు.

## సూరంపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి పులి కాటరత్నం, తోట చంద్రకాంతం, వానపల్లి పుల్లయ్య, కేసు బో యిన సూరమ్మ తదితర లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూప్రజలకు అభివృద్ధి – సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నాం అనిఅర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచాం అన్నారు.తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం.అర్హత లేని వైసిపి నేతలు నేడు విమర్శలు చేస్తున్నారు.దేశంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీ ,గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిమయం చేస్తున్నాం అని జ్యోతుల నెహ్రూ అన్నారు.మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుంది.రూ. 2 వేల నుంచి 3 వేలకు ఒకేసారి పెన్షన్ పెంచుతామని చెప్పి.. నిరుపేదలను మోసం చేసిన ఘనత వైసిపిదే.. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం అని అన్నారు.పేదల సంక్షేమం – అభ్యున్నతే మా నాయకుడికి ముఖ్యంరాజకీయం కోసం విమర్శలు చేయడం తప్ప విధానపరంగా మాట్లాడే ధైర్యం వైసిపికి లేదు అని నెహ్రూ అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 90% హామీలు అమలు చేసాం.. త్వరలో మిగిలినవి కూడా అమలు చేస్తాంరాబోయే రోజుల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తాం అని ఆయన అన్నారు.కాలం చెల్లిన వైసీపీ పార్టీకి.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు అని నెహ్రూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, కుంచె రామకృష్ణ, సూరంపాలెం బాలు, గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్య రెడ్డి, కర్రీ చంద్రరావు, అల్లం గోవిందు, అల్లం శ్రీను, నల్లాల శివ తదితరులు పాల్గొన్నారు.

## 55వేలకోట్ల పింఛన్లు అందించిన ఘనత చంద్రబాబుదే : మాజీమంత్రి ప్రత్తిపాటి

ఆర్థిక ఇబ్బందులున్నా.. ఆదాయం లేకున్నా ప్రజాసంక్షేమం..సంతోషమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు.

రాష్ట్రాన్ని పెనువిపత్తు కబళించినా.. తీవ్ర నష్టం జరిగినా పింఛన్ల పండుగ ఆగలేదు

దేశంలో ఏ నాయకుడికి లేని పేరు..ప్రతిష్ఠలు, విశ్వసనీయత చంద్రబాబుకు ఉండటం ప్రజలకు, రాష్ట్రానికి గర్వకారణం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.



రాష్ట్రాన్ని కబళించి, తీవ్ర నష్టం కలిగించినా ఏపీలో పింఛన్ల పంపిణీ ఆగలేదంటే అందుకు ప్రధాన కారణం చంద్రబాబు నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.




**చిలకలూరిపేట నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** కూటమిప్రభుత్వం ప్రజల సంతోషం, సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తోందో చెప్పడానికి పింఛన్ల పంపిణీయే నిదర్శనమని, కేవలం 20 నెలల్లో రూ.55వేలకోట్లను పింఛన్ల రూపంలో పేద, మధ్య తరగతి వర్గాలకు అందించిన ఘనత చంద్రబాబుదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి పట్టణంలోని 37, 38 వార్డులు, మూడు మండలాల పరిధిలోని లింగుంగుంట్ల, అప్పాపురం, దింతెనపాడు గ్రామాల్లో పేదలసేవలో కార్యక్రమలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రము.. ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా చంద్రబాబు రాష్ట్రంలోని పేదలకు సామాజిక పింఛన్లు అందిస్తున్నారని, ఆదాయవనరులు లేకపోయినా కూడా ప్రజాసంక్షేమానికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రానికి ఎన్ని సమస్యలున్నా ప్రతినెలా ఠంచన్ గా 1వ తేదీన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు పింఛన్లు అందిస్తున్నది మన రాష్ట్రమేనన్నారు. మొంథా విపత్తు రాష్ట్రాన్ని కబళించి, తీవ్ర నష్టం కలిగించినా ఏపీలో పింఛన్ల పంపిణీ ఆగలేదంటే అందుకు ప్రధాన కారణం చంద్రబాబు నాయకత్వమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

**రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరిగితే.. వైసీపీకి, జగన్ కు బాధ..**

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగడాన్ని వైసీపీ భరించలేకపోతోంది. నిత్యం ఏడుస్తూ సమర్థంగా పనిచేస్తున్న కూటమిప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రంలో బాధపడే వారు ఎవరైనా ఉన్నారంటే అది వైసీపీ.. జగన్ మోహన్ రెడ్డేనని, ప్రజలకు పింఛన్లు పంచడాన్ని కూడా ఓర్చుకోలేని స్థితిలో ఉన్నారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రజా సంక్షేమం..రాష్ట్రాభివృద్ధి అనే నిరంతర ప్రక్రియను కూటమిప్రభుత్వం కొనసాగిస్తుందని, దాంతో వైసీపీ బాధతో కుంగి..కృశించి చివరకు రాజకీయాల నుంచే కనుమరుగు అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. పవన్ కల్యాణ్ చెప్పినట్టు చంద్రబాబు నాయకత్వం సుదర్ఘీ కాలం కొనసాగడం ఖాయమని, ఇతర రాష్ట్రాలు, ముఖ్యమంత్రులు మన ముఖ్యమంత్రి పనితీరును నిత్యం గమనిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దేశంలో ఏ నాయకుడికి లేని పేరు, ప్రతిష్ఠలు.. విశ్వసనీయత చంద్రబాబుకే ఉండటం తెలుదేశంపార్టీకి, ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, మద్దుమాల రవి, కోడె హనుమంతరావు, కందిమల్ల రఘురామారావు, తుబాటి కిషోర్, జంగా వినాయకరావు, నెల్లూరి హరిబాబు, చౌదరి, తోకల రాజేష్, మాణిక్యారావు, పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఎమ్మార్వో లు, ఎంపిడివోలు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజాలో పాల్గొన్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని, గడియారస్థంభం వద్ద గల, శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు మండప కమిటీ మరియు దాతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ చిన్న గురుస్వామి చే 18మెట్ల కలశపూజ, అభిషేక కార్యక్రమం మరియు ఎంతో రంగరంగ వైభవంగా, కనుల పండుగగా జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ మహొత్సవ కార్యక్రమానికి కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా విచ్చేసి, వారు నిర్వహించిన పంచామృత అభిషేకములు విశిష్టలంకరణతో ధూప దీప నైవేద్యం, పంచహారతులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మాల ధారణ గావించిన భక్తులు పాల్గొన్నారు

## తూర్పుగోదావరి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ జట్టు ఎంపిక..



**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీనియర్ పురుషుల జట్టు ఎంపిక ఐ పోలవరం మండలం జి. వేమవరం లో జరుగుతాయి అని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అడ్డగళ్ల నాగ రాంప్రసాద్ తెలియజేసారు... ది 8/11/25 నుండి 9/11/25 వరకు గుంటూరు జిల్లా పిడుగురాళ్ల లో జరిగే సాఫ్ట్ బాల్ స్టేట్ మీట్ లొ పాల్గొంటారు. సెలక్షన్ లొ పాల్గొనే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ 4, అసోసియేషన్ %×ణ% కార్డు.. జనన ధ్రువ పత్రం తీసుకొని రావాలి అని తెలిపారు.

## ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనం శంకుస్థాపనకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆహ్వానించిన గండేపల్లిఆర్యవైశ్య సంఘము




**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో గండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాకచర్ల బాబ్జి ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తేదీ ఆదివారం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య వనభోజనాలకు ఆహ్వానం పలికి ఆర్యవైశ్య కమిటీ భవనానికి స్థలం కేటాయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేసి ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కమ్యూనిటీ భవన శంకుస్థాపనకు నిర్వహించేందుకుఎమ్మెల్యే నెహ్రూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా గండేపల్లి లో ఆర్యవైశ్య కమ్యూనిటీ భవనం నిర్మించుకుందామని ప్రయత్నాలు చేస్తున్న మాకు ఎమ్మెల్యే నెహ్రూ సహకారంతో స్థలం కేటాయించి పంచాయతీ తీర్మానం చేసి నవంబర్ రెండో తేదీన ఆయన చేతి మీద శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోజల్లూరి ప్రదీప్, మామిడిపాక వెంకటరత్నం, వాకచర్ల బాబ్జి, వాకచర్ల నాగేశ్వరరావు, వాకచర్ల గోపి, మాతంశెట్టి రాము, సత్యవరపు బాబి, సత్య వరపు ప్రసాద్, ఎలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, ఇప్పర్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు జ్యోతుల నవీన్ పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు అనే ఆలోచన తో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, కోండ్రోతు శ్రీను, తుమ్మల కిషోర్, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**చిలకలూరిపేట నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** స్థానిక 10వ వార్డులో మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, చిలకలూరిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు యొక్క ఆదేశాల మేరకు 10 వ వార్డులో సచివాలయ సిబ్బంది తో పాటు తెలుగుదేశం పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నరు.

## మెంథా తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ.



**జి.మాడుగుల, నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జిమాడుగుల మండల కేంద్రంలో గల మలయంగార్ క్యాథలిక్ చర్చ్ ఆధ్వర్యంలో మెంథా తుఫాన్ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది, శనివారం జిమాడుగుల మండల కేంద్రంలో గల మలయంగార్ కెథలిక్ సెర్చ్ ఫాదర్ స్టీఫెన్ ఆధ్వర్యంలో సొలబం సర్పంచ్ ఐసారం హనుమంతరావు,జీ మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, చేతుల మీదుగా తుఫాను బాధితులకు బియ్యం , పప్పులు , నూనె, చింతపండు, కారం, మొదలగు నిత్యవసరా సరుకులను వరద బాధితులకు అందచేసారు. , ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణ, మాజీ ఎంపీపీ, మత్యరాస వెంకట గంగ రాజు( బుజ్జి, ) మాత్యారాస రామరాజు, కిముడు కళ్యాణం.,రీమలి కొండబాబు, చర్చి పెద్దలు స్టీఫెన్, జాకబ్ లు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలి రెండవ జిల్లా మహాసభ డిమాండ్



కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని జ్యోతుల నవీన్ హామీ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కల్యాణ మండపం: ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా రెండవ మహాసభలు జగ్గంపేట కాపు కళ్యాణ మండపం నందు శ్రీ వినాయక రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీ వినాయక రావులమ్మ తల్లి సంఘం అధ్యక్షులు కొలిసత్తిబాబు మహాసభ అధ్యక్ష వర్గాన్ని ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ మహాసభల ప్రాంగణాన్ని సందర్శించి కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటుందని, మీ డిమాండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వర్రావు గత మూడు ఏళ్లలో జరిగిన కార్యక్రమాల వివరాలను మహాసభ ప్రతినిధుల ముందు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభ జయప్రదానికి హాలు, భోజనాలు ఏర్పాటు చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సహకరించిన జగ్గంపేట ప్రజానీకానికి, నాయకులకు, వ్యాపారస్తులకు శ్రీ రావులమ్మ తల్లి తాపీ మేస్త్రీల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 20వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద భారీ జన సమీకరణతో ధర్నా నిర్వహించాలని పాల్గొన్న కార్మిక సంఘాల నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోర సత్తిబాబు, ముకుంద దుర్గారావు, గంగుమళ్ల శ్రీను, కడితి గణపతి, కంది సతీష్, కర్రీ బాబురావు, దంటవీరబాబు, కొల్లి సత్తిబాబు, కేంగం శ్రీను, కేంగం దుర్గాప్రసాద్, కేంగం రాజు, కంది బాబి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా...
## సేవా పథకాలతో మానవతా మూర్తిగా నిలిచిన కంబాల శ్రీనివాసరావు!







**గోకవరం, నవంబర్ 01:(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా వేడుకలు జరిగాయి. మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన పొట్టి శ్రీరాములు గారి త్యాగమే మన రాష్ట్రానికి పునాదిగా నిలిచింది. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, రాయపాటి సత్యనారాయణ, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, ధార శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల అనంతరం కంబాల శ్రీనివాసరావు తన మానవతా హృదయాన్ని మరోసారి చాటుకున్నారు. అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురికి ఆయన మొత్తం ?50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ రాజేశ్వరరావుకు లివర్ వ్యాధితో ఇబ్బంది ఉండటంతో ?10,000, రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన సమ్మంగి కృష్ణ గుండె వ్యాధితో బాధపడుతుండటంతో ?10,000, అల్లూరి సీతారామరాజు జిల్లా చీడిపాలెం గ్రామ గిరిజనుడు పల్లాల రాంబాబుకు డెంగ్యూ కారణంగా చికిత్స ఖర్చుల కోసం ?10,000, అలాగే అడ్డతీగల గ్రామానికి చెందిన గిరిజన యువతి ఎరుపోతు వరలక్ష్మి నర్సింగ్ కోర్సు ఫీజుల కోసం ?20,000 రూపాయల సహాయం అందజేశారు. ఈ సదవకాశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "సమాజంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా సహాయం చేయడం మన పౌర బాధ్యత. మనం అందరం కలిసి మానవతా విలువలను నిలబెట్టుకోవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని కంబాల శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ వి.వినోద్ కుమార్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లాలో తూఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు నీరు నిల్వవుంది దీనివల్ల క్రిములు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం తెలిపారు ఆయన మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా వర్షాలు కురుస్తున్నాయని వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువుగా ఉందన్నారు ప్రజలు తమ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి నిత్యం చేతులను సబ్బుతో చేతులు కడుకోవాలిని, నీరు త్రాగే ముందు నీటిని వేడి చేసి త్రాగలని ఈ పద్ధతులు పాటించడం వల్ల సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాంగా ఉండాలి తెలియజేశారు

## సంక్షేమ సహాయ కార్యక్రమాల వెల్లువ డాక్టర్ గ్లోరి



**పిట్టలవాని పాలెం నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** ఇది మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం వీటికి తోడు సహాయక కార్యక్రమంలో భాగంగా మొంథా తుఫాను భాదితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయుట శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జరిగింది అని పిట్టల వాని పాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి తెలిపారు ఆమె మాట్లాడుతూ పల్లెలలో గ్రామాలలో ప్రజలు సంతోషంతో ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడుచున్నారు.నెల మొదటి తారీకున ఎన్టీఆర్ సామజిక పింఛన్లు పంపిణీ చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని రుజువు చేసుకుంది ఈ రోజు ఒక వైపు పింఛన్ పంపిణీ చేస్తూ, మరోవైపు మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర రెడ్డి నర్రా హరికృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు

## బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు ఉత్తమ సేవా అవార్డు

ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా

ఉత్తమ సేవా అవార్డు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 1 (అఖండ భూమి న్యూస్) :** బాపట్ల జిల్లా లో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ కి బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు చేసిన సేవలకు ఉత్తమ సేవా అవార్డు ను ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నా రంగారావును పలువురు అభినందనలు తెలియజేశారు

## ఆంధ్రప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్ర డాన్సర్ నిషా మృతి




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 1 (అఖండ భూమి న్యూస్)** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలనాడు జిల్లా నరసరావుపేట మండలం లోని ములకలూరు వద్ద జరిగిన ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ డాన్సర్ నిషా (25) రోడ్డు ప్రమాదంలో అక్కడకక్కడే మృతి చెందారు మరిన్ని వివరాలకు వెళితే విజయవాడకు చెందిన మల్లికా అనే స్నేహితురాలితో నిషా కలిసి స్కూటీపై దేవాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ వారిని ఢీకొట్టిందని స్థానికులు తెలిపారు నరసరావుపేటలో ఈవెంట్స్ పనులకు సంబంధించి కొన్ని నెలలుగా వారు స్థానికంగా ఉంటున్నారు. మల్లిక గాయాలతో చికిత్స పొందుతోంది ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అరకు ఎమ్మెల్యే



**హుకుంపేట, నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గన్నేరు పుట్టు,జర్రకొండ, మేరకచింత పంచాయతీ గొప్పు గురువు, పొర్లు, గాసరపల్లి, గవ్వలమామిడి, గేదెలపాడు, సీసై పనులు, బంగారు బుద్ధి, బురద గుమ్మడి తదితర గ్రామాల్లో పర్యటించి మొంథా తుపాను ప్రభావాల వల్ల జరిగిన నష్టాలను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొండచరియలు విరిగిపడటం రోడ్లలో బారి బండారాలు మట్టి కురుకుపోవటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని అన్నారు. నూతన రోడ్డు వేసిన వంతెనలు లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. కొని గ్రామానికి రోడ్డు సౌకర్యంలేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. మా యొక్క సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. గాసరపల్లి గ్రామంలో స్కూల్ భవనం శిథిలావస్థకు చేరటంతో ఏరోజు ఏం జరుగుతుందో అని భయంతో విద్యార్థులకు విద్య బోధనలు నిర్వహిస్తున్నారని తక్షణమే నూతన భవనం కోసం కృషి చేయాలని అన్నారు. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం స్పందించి సమాధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్ళి సమస్య పరిష్కారం కోసం కృషీ చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ పాంగి అనిల్, వైఎస్ఆర్సీపీ అరకు అసెంబ్లీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ రేగం శివ రామకృష్ణ మేరకచింత సర్పంచ్ పాడి పద్మకుమారి, హుకుంపేట సర్పంచ్ సమీడ పూర్ణిమ, మాజీ ఎంపీపీ నైనీ బాలన్న మండల నాయకులు ఏడేల అప్పన్న, వెంకట్, సుబ్బారావు,నగేష్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకట రావు,నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు, మండల స్థాయి,పంచాయితీ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నాతవరంలో అయ్యప్ప పూజ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో శనివారం అయ్యప్ప పడిపూజ బైరాగి స్వామి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో గల అయ్యప్ప భక్తులు సాయంత్రం స్నానాలు ఆచరించి స్వామివారి భజనలతో పురవీధులలో స్మరించుకుంటూ గ్రామంలో గల గ్రామ దేవతలను సందర్శించుకుని అనంతరం స్వామివారి పదునెట్టంబడి పూజలో స్వాములంతా పాల్గొని స్వామివారిని భజనలతో స్మరించి స్వామి వారి ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో మండలములో గల అయ్యప్ప భక్తులు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.

## రాంబట్లపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**చెరుకుపల్లి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోనే రాంబట్లపాలెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి ఆదేశానుసారం అనగాని శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాసరెడ్డి సారధ్యంలో రాంభట్లవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోనే పిట్టు కోటిరెడ్డి పాలెం లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవరెడ్డి ఎక్స్ ఎంపీటీసీ పిట్టు సాంబిరెడ్డి జెన్నీ పూర్ణ కుమార్ ఆలుమలు చిరంజీవి రెడ్డి పేరు బోయిన పూర్ణారెడ్డి పాగోలు సాయి పిట్టు జనార్దన్ రెడ్డి గురవయ్య పగడం నాగిరెడ్డి మిండాల కోటేశ్వరరావు మిండాల శీను భద్రయ్య శబరి ఆలుమోలు సాంబిరెడ్డి ఆలుమోలు గోపి పిట్టు శివ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వెంకటద్రిపాలెం గ్రామంలో యన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి



**యర్రగొండపాలెం నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం వెంకటద్రిపాలెం గ్రామంలో యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ లు పంపిణీ చేసిన మండల ప్రధాన కార్యదర్శి బోడ చెన్న వీరయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు నలగాటి మల్లయ్య, డీలర్ బోడ పాపయ్య , అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం.



**ఆలమూరు, నవంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో టిడిపి నాయకులు,అధికారులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నవంబర్ 1 శనివారం ఘనంగా జరిగింది.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ, సచివాలయ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం సజావుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి,సకుమళ్ళ రాముడు,టిడిపి చొప్పెల్ల గ్రామ యూనిట్ కన్వీనర్ బళ్ళ హరికృష్ణ,టీడీపీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ మద్ది సతీష్,మెర్ల శ్రీనివాసు,పంచాయతీ కార్యదర్శి ఆర్ వెంకట లక్ష్మీ దేవి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

## రావులపాలెంలో పోలీసుల మెగా రక్తదాన శిబిరం, 11 మంది దాతలచే రక్తదానం చేయించిన డాక్టర్ చల్లా



**ఆలమూరు, నవంబరు 1(అఖండ భూమి న్యూస్):** పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీసులు రావులపాలెంలో ఎంకేఆర్ ఫంక్షన్ హాలులో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ప్రారంభించారు. ముందుగా రక్తదాన ఆవశ్యకతను అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఎస్పీ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ సమాజ రక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదన్నారు. దేశ సమగ్రత కోసం ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పిం చిన పోలీస్ అమరవీరుల త్యాగం అమూల్య మైనదన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణకోసమే కాకుండా సామాజిక సేవలోనూ ముందుంటుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ఆలమూరు ఎస్ఐ అశోక్,కానిస్టేబుల్ బ్లసన్ సేవలు ఎనలేనివని వారు కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో వందలాదిమంది రక్తదానం చేశారు. అలాగే 11 మంది దాతలచే రక్తదానం చేయించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎవీఆర్డీ ప్రసాద్, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, సీఐలు శేఖర్ బాబు, సీహెచ్ విద్యాసాగర్, ఆర్. భీమరాజు, సమీప పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు పాల్గొన్నారు.

## చిన్నశంకర్లపూడి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మురళిరాజు



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ నవంబర్ 1):** ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామంలో సగరులు ఆహ్వానం మేరకు శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని ఆలయ కమిటీ సభ్యులకు గతంలో ఆలయం నిర్మాణం చేసినప్పుడు 25,000 రూపాయలు ఈరోజు అన్నదానానికి 10000 రూపాయలు విరాళం అందజేసిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ చిన్నశంకర్లపూడి సర్పంచ్ ఏపూరి నాగమణి రామారావు చిన్నశంకర్లపూడి ఎంపీటీసీ పిల్లా చిన్నా ఏపూరి శ్రీను పెనుబోతుల నాగేశ్వరరావు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు ముఖ్య నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రవరం నుండి జిల్లేడు పూడి వరకు జంగిల్స్ తొలగింపు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల డియర్ వరం గ్రామం నుండి జిల్లేడు పూడి వరకు రోడ్డుకి ఇరువైపులా జంగిల్స్ విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉందని శనివారం జెసిబి తో జంగిల్స్ ని తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాండ వ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ డి ఎర్రవరం సర్పంచ్ ఈ సత్యవతి ఉప సర్పంచ్ లాలం రామ్ నాయుడు జిల్లేడు పూడి సర్పంచ్ లాలం రమణ వెంకటేష్ సబ్బవరపు స్వామి నాయుడు సబ్బవరం అప్పలనాయుడు శెట్టి బోసయ్య తదితరులు పాల్గొన్నారు

అఖండ భూమి

ఆదివారం 02-11-2025

# డాన్సర్ నిషా కు చరణ్ ప్రభాకర్ నివాళులు



**గుంటూరు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు కళావతి మెగా ఈవెంట్స్ వారి దగ్గర పలు ఆర్కెస్ట్రా ఈవెంట్స్ వారికి తరచు ఈవెంట్ డాన్సర్ గా నిషా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందటం తీరని లోటని చాలా బాధాకరమని స్టేజి%ఒ%ఫిలిం సకల కళాకారుల సంక్షేమ సంఘం ఫౌండర్%ఒ%ప్రెసిడెంట్ కళావతి మెగా ఈవెంట్ స్ అధినేత చరణ్ ప్రభాకర్ తెలిపారు ఆయన కార్యాలయంలో నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి కళాకారుని కోల్పోయాము అందుకే ప్రతి కళాకారులు కూడా ముందస్తు జాగ్రత్తతో సంఘంలో సభ్యత్వం కలిగి ఉంటే ప్రమాదవశాత్తు కలిగినప్పుడు సభ్యత్వ బెనిఫిట్స్ 10 లక్షలు కుటుంబానికి ఎంతో భరోసా ఇస్తుంది అని తెలిపారు నాతో పాటు పనిచేసిన డాన్సర్ నిషా కి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలనికోరుకుంటున్నామని చరణ్ ప్రభాకర్ తెలియజేశారు

# అరకు ప్రభుత్వ దావఖానలో సమస్యలు తిష్ట.

- కనీస సౌకర్యాలు కరువు.
- ఎమర్జెన్సీ వార్డుపై అసంతృప్తి
- రాష్ట్ర సంఘటన శాఖ మంత్రి మధుకర్ జి.
- కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజుకు పరామర్శ.





**అరకు వ్యాలీ,నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** ద్విచక్ర వాహనం నుంచి అదుపుతప్పి పడిపోయి అరుకు ఏరియా ఆసుపత్రిలో కొద్దిరోజుల నుంచి చికిత్స పొందుతున్న కేంద్ర కాపీ బోర్డు సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి రాజు ను రాష్ట్ర సంఘటన శాఖ మంత్రి మధుకర్ జి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్ శుక్రవారం రాత్రి ఆయనను పరామర్శించారు. అనంతరం అరకు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రాముతో ఆసుపత్రి విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం రాష్ట్ర సంఘటన శాఖ మంత్రి మధుకర్ జి మాట్లాడుతూ..ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని మాట్లాడారు. రోగులు చికిత్స పొందే బెడ్డులలో పరుపులు కూడా లేవని రోగులు తమ సొంత దుప్పట్లు పరుచుకున్నారని, బాత్రూంలో నీళ్లు అందుబాటులో ఉండట్లేదని, ఎమర్జెన్సీ విభాగాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో పూర్తి సదుపాయం లేకపోవటానికి గల కారణాలను తెలియపరచాలని సూపరిండెంట్ రాము కు హెచ్చరించారు. ప్రభుత్వం వైద్యం నిమిత్తం కోట్లు ఖర్చు పెడుతుంటే కలిసి సౌకర్యం లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి రాష్ట్ర స్థాయి దృష్టికి పెడతానని తెలిపారు.

# తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వైబి అగ్రహారం గ్రామంలో శనివారం తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా గన్నవరం కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జరిగిన తుఫానులో పునరావాస కేంద్రాలలో గత నాలుగు రోజులుగా నివసించిన బాధితులకు ప్రభుత్వం వారికి అండగా ఉంటూ నిత్యవసరుకులు పంపిణీ చేయడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వో బి శేషు తెలుగుదేశం పార్టీ నాయకులు రామకృష్ణ జనసేన పార్టీ నాయకులు బైన మురళి బిజెపి నాయకులు మురళి గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కుటమి ప్రభుత్వంలో ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ


పార్లమెంట్ మహిళ అధికారిని కార్యదర్శి దగ్గుమల్లి రాణి





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం జనసేన బిజెపి కలయిక కూటమి ప్రభుత్వంలో ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 7 గంటల నుండి పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తున్నారని బాపట్ల పార్లమెంట్ మహిళ అధికారిని కార్యదర్శి దగ్గుమల్లి రాణి తెలిపారు శనివారం బాపట్ల పట్టణంలోని 30 వ వార్డు దగ్గుమల్లెవారిపాలెం లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడారు

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ








**భువనగిరి నవంబర్ 1.(అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం నియోజకవర్గంలో శనివారం నాడు జరిగిన వివిధ వివాహ వేడుకలలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేశం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా శ్రీకాంత్ వివాహం అఖిలతో జరుగగా ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శివ కుమార్ యాదవ్ వివాహం శిరీషతో జరగగా ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని పగిడిపల్లి గ్రామ గ్రామానికి చెందిన భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్, భువనగిరి మాజీ మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్ విజయలక్ష్మిల కుమారుడు బాల మహేష్ యాదవ్ వివాహం భార్గవితో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పితృమూర్తి తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ కు చెందిన బిక్షపతి యాదవ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అంతిమ యాత్రలో మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు.....

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో గల సోమరాజు గూడెం కు చెందిన పర్రె రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శనివారం నాడు బీర్ల యువసేన నాయకుల ద్వారా రాములమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల యువసేన నాయకులు పర్రె రమేష్, కర్రె అజయ్, అందె అఖిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వానరాశి మార్క్, మోతే వెంకటేష్, గ్యార సిద్ధులు, పర్రె రాజు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.



మాదకద్రవ్యాలఅక్రమ రవాణాపై కఠిన చర్యలు : అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్










**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిని మాదకద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి కె.లలితా కుమారి తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు " మిషన్ పరివర్తన " కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్నవారి వివరాలను హెల్ప్‌లైన్ : 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఖాసిం బేగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, దివ్యాంగుల శాఖ సిబ్బంది, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ బోర్డు ప్రైవేట్ పరం మానుకోవాలి....

భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్....







**బూర్గంపాడు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు పరం నిర్ణయాన్ని మానుకోవాలని బౌ సీఐటీయు గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారాపాక లో గల సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశానికి ఎస్ శ్రీను అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ బీమా బోర్డు ప్రైవేటు పరం చేస్తూ, కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తుందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు ఉన్న బీమా సౌకర్యాన్ని సైతం లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ కుట్రలకు పూనుకుంటుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా ఉద్యమించి, కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ప్రసూతి, ప్రతి కార్మికులకు సహజ, ప్రమాద మరణం సంభవిస్తే బీమా నుండి పొందే అవకాశాన్ని ఇప్పటికే సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. భీమారంగాన్ని ప్రైవేటుపరం చేస్తే భవిష్యత్తులో కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నచిన్న సమస్యలను సరిచేసి, కార్మికకు రావలసిన భీమా డబ్బులు వచ్చే విధంగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు బీమా నుండి అందే సహాయాన్ని అందించడంలో కార్మిక శాఖ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. భవన నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులకు నూతన విధానాలు తీసుకువచ్చి, ఆహార భద్రత కార్డు ఉన్నవారికి అందుతుందని చెప్పడం సమంజసం కాదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ బీమా పథకంలో చేరేందుకు హార్వత కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకొని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి తోట మల్లయ్య, నాయకులు సిహెచ్ రమణయ్య, ఓర్సు పాండు, బోళ్ల ధర్మ, కన్నయ్య, భిక్షూ, బిక్కీ, ప్రేమ్చంద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు....

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సత్తా ఏంటో చూపిస్తా... మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ



**జూబ్లీహిల్స్ నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి సత్తా ఏంటో చూపిస్తానని బీజేపీ మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మా ధీమా వ్యక్తం చేశారు, ఇప్పటివరకు జూబ్లీహిల్స్ పరిధిలోని అన్ని డివిజన్లో బిజెపి నినాదమే వినిపిస్తుందని ప్రజలు స్పష్టంగా తెలిపారన్నారు. బిజెపికి సంపూర్ణ మద్దతు ఓటర్ల నుంచి లభిస్తుందని పద్మ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్. రమేష్. సాయి శక్తుల కృషి చేస్తున్నారని పేర్కొన్నారు, మహిళలు అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో మేరీ. లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఆర్.సి.యం ఆర్గానిక్ ప్రొడక్ట్స్ వినియోగించాలి..!!



**చండూరు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు శ్రీ కురుపాటి గణేష్ (కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు) ఆర్.సి.యం స్టోర్ ను సందర్శించి, మార్కెట్లో అతి తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రొడక్ట్స్, ఇంట్లో అవసరమయ్యే సరుకులు అతి తక్కువ ధరకే లభించును.. వాటి వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.. కాబట్టి ఆర్.సి.యం ప్రొడక్ట్స్ ప్రతి ఒక్కరు వాడాలని ఆయన అన్నారు..ఆర్గానిక్ ప్రోడక్ట్స్ వలన కలిగే లాభాల గురించి తెలుసుకొని ఆర్.సి.యం స్టోర్ కి విచ్చేసి వారికి కావలసిన వస్తువులు తీసుకోవడం జరిగింది.

# పర్యావరణ అనుమతుల జారీకి కీలక ఆధారం...జిల్లా చిన్న తరహా ఖనిజాల సర్వే నివేదిక

జిల్లా ప్రజలు సలహాలు సూచనలు వెబ్సైట్లో నమోదుకు అవకాశం.

21 రోజుల వరకు వెబ్సైట్లో నమోదు చేయవచ్చు.

**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని చిన్నతరహా ఖనిజాల మైనింగ్, క్వారీ లీజుల మంజూరుకు అవసరమైన పర్యావరణ అనుమతుల జారీకి కీలక పత్రంగా ఉపయోగపడే జిల్లా సర్వే నివేదికను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు గనులు %ఒ% భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కొత్త క్వారీ లీజులు మంజూరు చేయాలన్నా, ఇప్పటికే నడుస్తున్న లీజుల పునరుద్ధరణ చేయాలన్నా పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ (%బాజు×ూాూ%) పరిశీలనలో, ఈ సర్వే నివేదిక కార్యదీపికగా, రిఫరెన్స్ డాక్యుమెంట్‌గాఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మరియు సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు రూపొందించిన ఈ నివేదికలో ౨ఐజిల్లా ఖనిజ వనరులుఐఉన్న క్వారీ లీజుల వివరాలుఐభౌగోళిక స్వరూపం ఐవాతావరణం-వర్షపాతం వాగులు%-%నదులు అటవీ ప్రాంతాలుఇలాంటి సమగ్ర సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు. ప్రజలు ఈ నివేదికపై తమ అభిప్రాయాలు, సూచనలు 21 రోజుల్లోగా సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం అందిన సూచనలను పరిశీలించి అంతిమ జిల్లా సర్వే నివేదికను %బాజు×ూాూ%కు పంపనున్నట్లు చెప్పారు.

# అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మైనార్టీ సోదరులు..!!



**చండూరు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం మైనార్టీ కోటలో మాజీ క్రికెటర్ మొహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రి పదవి వివరించింది. శుక్రవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సమక్షంలో ఆయన ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహచర మంత్రులు పాల్గొని అజారుద్దీన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేసి అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం శుభ పరిణామం అని ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ జావేద్ శుక్రవారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపాడు, కాంగ్రెస్ అధిష్టానానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. అదేవిధంగా జిల్లాలలో కూడా మైనార్టీలకు సమచితస్థానం కల్పించాలని కోరాడు..

# చండూరు మున్సిపాలిటీ పదవ వార్డులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసిన : లింగోజు కిరణ్ కుమార్..!!



**చండూరు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ పదవ వార్డులో కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ అధ్యక్షులు లింగోజు కిరణ్ కుమార్ తన సొంత ఖర్చుతో పదవ వార్డులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించడమే కె.ఆర్.జి ఆర్ ఆర్మీ ఫౌండేషన్ లక్ష్యం.ప్రతి పేద కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడలో నడవడమే ఆయన ధైర్యమని, ఏలాంటి ఇబ్బందులు ఉన్నా మా సహాయ సహకారాలు ఎల్లవేళలా నిరుపేదలకు ఉంటాయన్నారు..ప్రజలు నిరుద్యోగులు, మహిళ, పదవ వార్డు వాసులు, విద్యార్థులు, లింగోజు కిరణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీనే..

గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా.





**రంగారెడ్డి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామంలోని వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలంగాణ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి.ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమాతో కలిసి ప్రచారం చేయడం జరిగిందన్నారు.ప్రచారంలో భాగంగా సాయిబాబా సునీత గోపినాథ్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వాళ్ళు ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారన్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారని.అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థిని స్వాగతం పలుకుతున్నారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురాబోయేది బిఆర్ఎస్ జెండానే అని తెలియజేశారు.

# బెల్లంపల్లి పట్టణములో రోడ్డు వెడల్పు అందరికీ ఉపయోగకరంగా ఉండాలి



**బెల్లంపల్లి నవంబర్ 01(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలో 100 ఫీట్ల రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగినది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జేఏసీ స్వాగతిస్తున్నది.బెల్లంపల్లి ఎస్ జీ కే ఎస్ కార్యాలయ ఆవరణలో రైతు,కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణం నందు గతంలో రోడ్డు వెడల్పులో చిరు వ్యాపారస్తులు,ఉపాధి కోల్పోవడం జరిగినది.దీనికి సంబంధించి వారికి ప్రత్యామ్యాయంగా ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చిన అధికారులు ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యామ్నాయం చూపించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పుడు కూడా ఎమ్మెల్యే సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి మొదలుకొని కొత్త బస్టాండ్ వరకు 100 ఫీట్ల రోడ్డు చేస్తామని శంకుస్థాపన చేయడం జరిగినది.కానీ దీని ద్వారా చాలామంది చిరు వ్యాపారస్తులు తమ ఉపాధిని కోల్పోతున్నారు.వీరికి ఉపాధి కోల్పోకుండా ప్రత్యామ్నాయం చూపించిన తర్వాత రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టాలని,రైతు,కార్మిక సంఘాల ఐక్య వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు.సింగరేణికి సంబంధించిన 165,వ్యాపార సముదాయాలను,కోటర్స్ ను సింగరేణి యాజమాన్యం 2018లో స్థానిక రెవెన్యూ శాఖకు అప్పగించడం జరిగినది.2019 సంవత్సరంలో మున్సిపల్ కౌన్సిల్లో పురపాలక సంఘానికి అప్పజెప్పాలని కౌన్సిల్ తీర్మానం కూడా చేశారు.కానీ అప్పటినుండి ఇప్పటివరకు పురపాలక సంస్థకు అప్పజెప్పలేదు.కారణాలు ఏమైనప్పటికీ కానీ స్థానిక పురపాలక సంఘం కమిషనర్ 165 షాప్స్ కు సంబంధించి ఒక నోటీసు జారీ చేయడం జరిగినది.అందులో పేర్కొన్న విధంగా 165 షాపులు తమ తమ పేర్లపై నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి రెవెన్యూ అప్పగించింది,రెవెన్యూ మున్సిపాలిటీకి అప్పగించాలి,ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు అప్పగించలేదని వారు ప్రశ్నించారు.పైగా ప్రభుత్వానికి సంబంధించిన,ఈ వ్యాపార సముదాయాలకు మున్సిపాలిటీ నెంబర్లు ఇచ్చింది.సింగరేణి అని ఇచ్చిందా? మున్సిపాలిటీ తమవే అని ఇచ్చిందా? రెవెన్యూ అని ఇచ్చిందా? నెంబర్లు ఇవ్వడమే కాకుండా నోటీసులో తమ వద్ద ఆధారాలను ఐదు రోజుల్లోగా తమకు సమర్పించాలని లేకపోతే స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నది.ఆధారాలు సమర్పిస్తే వారికే సొంతం చేస్తారా? , రెవెన్యూ యంత్రాంగం,పురపాలక సంఘం కమిషనర్,ఈ యొక్క ప్రభుత్వం 165 షాపుల విషయమై ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.తక్షణమే 165 వ్యాపార సముదాయాలను స్వాధీనం చేసుకొని,1o1, పద్ధతిలో పునర్నిర్మించటం ద్వారా మున్సిపల్ ఆదాయం పెరగడమే కాకుండా ఇంకా కొందరికి వ్యాపారాలు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పాత సిఎస్పి స్థలాన్ని మొదలుకొని పాత ఏరియా ఆసుపత్రి వరకు నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని పాత ఏరియా ఆసుపత్రి మొదలుకొని పోచమ్మ గుడి,సింగరేణి గ్యారేజ్ మొదలుకొని అశోక్ నగర్ వరకు,శిశు మందిర్ రోడ్డు బెల్లంపల్లి బస్తి రోడ్ ఏఎంసి నుండి కాంట ఏరియా వరకు,సింగరేణి ఏరియా ఆసుపత్రి మొదలుకొని ఏఎంసీ వరకు వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయొచ్చని రైతు,కార్మిక సంఘాల జేఏసీ తెలియజేస్తున్నది. అభివృద్ధి అంటే రోడ్లు వెడల్పు చేయడమ,రోజు చిరు వ్యాపారాలు చేసుకుని బ్రతికే వారి ఉపాధినుండి గెంటి వేయడం కాదు,వారి జీవన ప్రమాణాలు పెంచడం,వారికి ఉపాధి చూపించడం, పెన్షన్లు ఇస్తాం నిరుద్యోగ భృతి ఇస్తాం, కాదు,ఎన్నో వనరులున్న బెల్లంపల్లి ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వారి కొనుగోలు శక్తిని పెంచడం,దీని ద్వారా వ్యాపారాలే కాదు పట్టణము కూడా అభివృద్ధి అవుతుంది.ఉన్నవారికి ఉపాధి చూపించలేని,ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు,ఉన్న ఉపాధిని లాగేసుకునే హక్కు లేదు అని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో టీ.మణి రామ్ సింగ్ టిడిపి పట్టణ కార్యదర్శి,ఎండీ చాంద్ పాషా సిపిఐ ఎం -ఎల్ ఎన్డీ రాష్ట్ర నాయకులు,అంబాల మహేందర్ ఎస్జీకేఎస్ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు,ఏఐకేకేఎస్ గోగర్ల శంకర్ రాష్ట్ర నాయకులు,దుగుట తిరుపతి,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ లింగోజు కిరణ్ కుమార్..!!

**చండూరు నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** చండూరు తాజా మాజీ సర్పంచ్ కలిమికొండ పరిజాత-జనార్ధన్ కుమారుని రిసెప్షన్ లో పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించిన, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్,కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ అధ్యక్షులు లింగోజు కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు..

## లోకల్ బాడి అదనపు కలెక్టర్ (ఏసి ఎల్ బి) ఇంచార్జ్ గా మదన్ మోహన్ ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** జిల్లా రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ . ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకక్ బాడి బాధ్యతలను శనివారం స్వీకరించినందున జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్ల కు తావులేకుండా వంద శాతం పనులు జరగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చంద్రశేఖర్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడకు చెందిన కొత్తూరి కిషన్ కుమారుడు, కొత్తూరి నరేష్,అనారోగ్యంతో చనిపోగా టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శనివారం హరిజనవాడలో ఇంటికి వెళ్లి పరామర్శించి కొత్తూరి నరేష్ కుటుంబానికి,20,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు అలాగే గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబాలకు ఎల్లవేళలా ఉంటానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు, పొదల,పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా మమత, పొదల రాజు,సలీం,గడ్డమీది మహేష్,మామిళ్ళ రమేష్, కిరణ్, కోటేశ్వర్,యూత్ సభ్యులు,నర్సుల మహేష్, మున్న, గౌస్, శశి,హైమద్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ లో గెలిచేది ఆ పార్టీనే..

### ముందంజలో అధికార కాంగ్రెస్. బిజెపి ఉన్నట్లు సర్వే నిర్ణయం..







**జూబ్లీహిల్స్ నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాజకీయాలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కీలకంగా మారింది. మూడు పార్టీలకూ అగ్నిపరీక్ష పెడుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ..ఈ నియోజకవర్గంపై కన్నేశాయి. దీన్ని హస్తగతం చేసుకోవడానికి పోటీ పడుతున్నాయి. పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ ప్రచార వేడి పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారంటే.. ఈ ఎన్నికను ఆ పార్టీ ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ శాసన సభ్యుడు మాగంటి గోపీనాథ్ కన్నుమూత వల్ల ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అవసరమైన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనుంది. 14వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఇప్పటికే నామినేషన్ల పర్వం మొత్తం ముగిసింది. ఆయా పార్టీలన్నీ ప్రచారబరిలో దిగాయి. సిట్టింగ్ బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. ఈ పరిస్థితుల మధ్య లోక్ పోల్ సంస్థ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించింది. ఓటర్ల మనోగతాన్ని అడిగి తెలుసుకుంది. 3,100 మంది ఓటర్ల అభిప్రాయాలను సేకరించింది లోక్ పోల్. ఇక్కడ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనపర్చుతోంది. ఈ నియోజకవర్గంలో 44 శాతం మంది ఓటర్లు కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నారు. బీఆర్ఎస్- 38, బీజేపీ- 15 శాతం ఓటర్ల మద్దతు కనిపించింది. ఇతరులు మూడు శాతం మేర ప్రభావం చూపనున్నారు. బీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్య ఆరు శాతం తేడా ఉండటం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే.. ఈ రెండు పార్టీల మధ్య హోరాహోరీ పోరు తప్పకపోవచ్చు. కాంగ్రెస్ కు ఏఐఎంఐఎం మద్దతు ప్రకటించడం టర్నింగ్ పాయింట్ గా పేర్కొంది. నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎంఐఎం మెజారిటీ మద్దతుదారులు, ఆ పార్టీ ఓటుబ్యాంక్.. కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారని లోక్ పోల్ అంచనావేసింది. కాంగ్రెస్ కు ఆధిక్యత ఇచ్చిన ఆరు శాతం ఓటర్లల్లో ఎక్కువమంది ముస్లింలే ఉన్నారని పేర్కొంది. బీఆర్ఎస్ లో ప్రారంభంలో ఉన్న దూకుడు ఇక్కడ కనిపించట్లేదని, క్రమంగా వెనుకపడుతోందని లోక్ పోల్ అభిప్రాయపడింది. మాగంటి సునీత గెలుపు కోసం కేటీఆర్ తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ..కిందిస్థాయి క్యాడర్ లో ఆ జోష్ కనిపించట్లేదు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడంలో బీఆర్ఎస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రచారం సానుభూతి కోణం చుట్టూ తిరుగుతోండటం కూడా మైనస్ గా మారింది. హిందూ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తన ప్రచారాన్ని కొనసాగిస్తోంది. బీఆర్ఎస్ సాంప్రదాయ ఓటు బ్యాంకును కొంతమేర చీల్చే అవకాశం ఉందని తెలుస్తోంది.తెలుస్తోంది. ఏది ఏమైనా అభ్యర్థుల నాడి మాత్రం ఓటర్ చేతిలోనే ఉంది.

## ఐదంతస్తుల భవనాన్ని కూల్చేసిన హైడ్రా...

### తప్పుడు డాక్యుమెంట్లు సృష్టికరణ...



**రంగారెడ్డి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మియాపూర్లో నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనాన్ని శనివారం ఉదయం హైడ్రా కూల్చేసింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించి, సర్వే నెంబర్లు మార్చిన ఒక నిర్మాణ సంస్థ భారీ అపార్టమెంటును నిర్మిస్తోంది.ఈ నిర్మాణంపై స్థానికులు హైడ్రాకు అనేక ఫిర్యాదులు చేశారు. సర్వే నెంబరును మార్చేసిన సంస్థ అపార్టమెంట్లు కట్టడమే కాకుండా అనేకమందికి అమ్మేసింది. ఇదే విషయాన్ని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదులను పరిశీలించిన హైడ్రా నిజమే అని నిర్ధారణ చేసుకుని ఈరోజు ఉదయం రంగంలోకి దిగింది. నిర్మాణం దగ్గరకు చేరుకున్న హైడ్రా అధికారులు యాజమాన్యంతో మాట్లాడారు. స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకురావాలని సూచించారు. యాజమాన్యం తరఫున కొందరు వచ్చి డాక్యుమెంట్లను చూపించారు. హెచ్ఎండీఏ ప్రకారం మియాపూర్లో 100 సర్వే నెంబర్ మాత్రమే ఉండగా డాక్యుమెంట్లలో 100/ 307, 308 సర్వేనెంబర్లున్నట్లుగా నమోదయ్యింది. దీంతో అనుమానం వచ్చిన అధికారులు రెవిన్యు శాఖ అధికారులతో మాట్లాడితే 100 సర్వే నెంబర్లో 307, 308 అన్ననెంబర్లే లేవని క్లారిటి ఇచ్చారు. దాంతో డాక్యుమెంట్లను సంస్థ యాజమాన్యం తప్పుగా మార్చేసిందని అర్థమైంది. తప్పుడు డాక్యుమెంట్లతోనే యాజమాన్యం అపార్టమెంట్లను కట్టేస్తు కొందరికి అమ్మేసింది కూడా. విషయం పూర్తిగా అర్థమైన హైడ్రా అధికారులు వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయటమే కాకుండా కూల్చివేతలు మొదలుపెట్టేశారు. ప్రభుత్వ స్థలంలో తప్పుడు డాక్యుమెంట్లతో యాజమాన్యం అపార్టమెంట్ కడుతున్నట్లు హైడ్రా ప్రకటించింది. అందుకనే భవనాన్ని కూల్చేస్తున్నట్లు చెప్పింది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్తగా హైడ్రా అధికారులు భారీగా పోలీసులను మోహరించారు.

## ప్రతి ఒక్కరికి న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలి....

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజ్ పిలుపు....



**భువనగిరి నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రతి ఒక్కరికి న్యాయ సహాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు న్యాయవాదులకు సూచించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం సముదాయంలో గల బార్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (భారత సాక్షా అభినయం) బి ఎస్ ఏ లపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అనేక శనికావేశాలలో ఎంతోమంది నేరస్తులుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. వారికి భారత చట్టాలపై అవగాహన కల్పించి, చట్టాలకు లోబడి ఉండేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం సీనియర్ న్యాయవాది గంట విద్యాసాగర్ రెడ్డి న్యాయవాదులకు భారత సాక్షి అభినయం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయిలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, సీనియర్ న్యాయవాదులు నాగారం అంజయ్య, కుక్కదువు సోమయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమయ్య....





**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పితృమూర్తి సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం నాడు హరీష్ రావు నివాసానికి వెళ్లి, ఆయన పితృమూర్తి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు, తదనంతరం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగుంట సునీత గోపీనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ లోని మూడవ ఏరియాలో నాయి బ్రాహ్మణులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి సందర్శించి.



**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 3 లారీలలో 1106 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని శ్రీ బాలాజీ ఇండస్ట్రీ గాడిచర్ల పల్లి కి పంపించమని మిల్లర్ ట్యాగింగ్ చేసుకుని జెనరేట్ చేస్తే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలపగా వెంటనే మిల్లర్ ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిసిఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. రైతులు తేమశాతం వచ్చేవరకు కేంద్రంలో ఆరబోసే వాళ్ళు సాయంత్రం కుప్పలు చేసుకుని టార్పాలిన్ కవర్లు కప్పితే అకాల వర్షాలు వచ్చిన ధాన్యం తడవకుండా ఉంటుందని తేమశాతం వచ్చేవరకు పోలాల వద్ద ఆరబోయడం మంచిదనీ రైతులకు సూచించారు. ఈ రోజు 12 మంది రైతుల ధాన్యం తేమ వచ్చిందని వరి క్లీనింగ్ చేసాక ఎక్కువ మంది లేబర్ నీ పెట్టుకొని గన్నీలలో నింపి ఈ రోజు రాత్రి వరకు లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందికి ఆదేశించారు. తేమ శాతం చెక్ చేశారు. సాయంత్రం వరకు ఆరబోస్తే తేమశాతం వస్తుందని వెంటనే క్లీనింగ్ చెయ్యాలని రైతుకి సూచించారు. సెంటర్ లో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి) ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం రాగానే వెంటనే క్లీనింగ్ చేయించి గన్నీలలో నింపి లోడ్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సెంటర్ సిబ్బందినీ ఆదేశించారు.

## రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి %-% రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి .. పి ప్రావీణ్య , జిల్లా కలెక్టర్.







**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో రివిజన్ పురోగతిని సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్నికల సిబ్బందితో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం 2002 ఎలక్టోరల్ జాబితాను ఆధారంగా తీసుకుని 2025 ఓటర్ల జాబితాను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేసి, ఓటర్లను నాలుగు కేటగిరీలుగా (%ూ, దీ, జ, ఐ%) విభజించినట్లు తెలిపారు. కేటగిరీ %ూ% లోని ఓటర్లను %దీూ% యాప్ ద్వారా ధృవీకరిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల ఓటర్ల నిర్ధారణ పూర్తయిందని, మిగిలిన 12 లక్షల ధృవీకరణను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య అధికారులతో మాట్లాడుతూ ం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ,బి ఎల్ ఓలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు సమన్వయంతో కేటగిరీ %ూ% ఓటర్లను యాప్ ద్వారా ధృవీకరణ ,కేటగిరీ %జ, ఐ% ఓటర్లను కేటగిరీ %ూ% కు అనుసంధానం చేసే పనిని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఆర్డీఓలు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### లబ్ధిదారులకు సూచించిన ఎంపీడీవో...



**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** సొంతిల్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు తమ నివాసాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యాంజనేయ ప్రసాద్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం నాడు ఆయన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని లబ్ధిదారులు సకాలంలో పూర్తిచేసి మరింత మందికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అనురాధ, గృహ నిర్మాణ శాఖ అధికారి జ్యోతి, ఆలేరు ఏఎస్ఐ ఆంజనేయులు, ఇంటి నిర్మాణ ముడి సర్కు రవాణాదారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు....

## పీఎం సూర్య కుమార్ ముఫ్తి బిజిలి యోజన-మోడల్ సోలార్ విలేజ్ పథకంపై కలెక్టర్ సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** పి యం సూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన - మోడల్ సోలార్ విలేజ్ పథకం భాగంగా మోడల్ సోలార్ గ్రామం ఎంపిక కోసం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పడింది .ఈ పథకం ద్వారా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుందని, మార్గదర్శకాల ప్రకారం, ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండాలన్నారు (తాజా జనాభా లెక్కల ప్రకారం). ఈ నిబంధనల మేరకు, కామారెడ్డి జిల్లాలోని ఎంపికకు 18 అర్హతగల గ్రామాలు పోటీకి అర్హత పొందాయి. పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో అత్యధిక సోలార్ వ్యవస్థ శక్తి కలిగిన గ్రామం జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక అవుతుంది. పోటీ కాలం పూర్తయిన తర్వాత సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ గ్రామం ఎంపికైనట్లు కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఈ పథకంతో అన్ని రకాల ప్రభుత్వ భవనాలకు ఉచిత%శీ%ఘా సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయబడ్డాయి. మార్గదర్శకాల ప్రకారం, సోలార్ గ్రామ మార్గదర్శకాలకు అనుగుణంగా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (%ఖూ=%) తయారు చేయాలని సౌర శక్తికి సంబంధించిన అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన సంవత్సరంలోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవాలని,కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించండి

### ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాల తో ప్రజా ఉద్యమాలను ఆపలేరనీ ఖమ్మం జిల్లా లో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.. కార్యాలయంలో వారి మృతి కి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సమావేశంలో మాట్లాడారు. అనేక ప్రజా ఉద్యమాలకు రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామాల్లో నిన్న తెల్లవారుజామున కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా చంపారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పార్టీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు . పాతర్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గా రెండు సార్లు ప్రజాప్రతినిధిగా పనిచేశారు గ్రామంలో రాజకీయంగా సిపిఎం ను ఎదుర్కోలేని కాంగ్రెస్ గుండాలు కిరాయి గుండాలతో చ%శీ%పించారనీ సౌమ్యుడు ప్రజలలో కలిసి పోయే మనిషిగా పేరు ఉండి అనేక ఉద్యమాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్వహించిన సందర్భంలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో %ఎజూఎ% పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరం, కొత్త నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు రేణుక, ముదాం అరుణ్ లు ఉన్నారు.

# ప్రజా పోరాటాల ద్వారా అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం....

## సిపిఐ ఎంఎల్ ఎన్డీఆర్ నాయకుల పిలుపు....



**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని అమరవీరులు అయిన పోరాటయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశంలో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జన్నె మల్లేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ సభకు సబ్ డివిజన్ కార్యదర్శి ఐల రాములు అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎందరో విప్లవోద్యమకారులు నేలకొరిగారని అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన అమరవీరుల ఆశయాల సాధన కోసం పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పాలకుల అసమర్థ విధానాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకువెళ్లి, చైతన్యవంతం చేస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యసాధన కోసం ప్రజలను కంకణబద్ధులు చేసేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ వరలక్ష్మి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రవి, డివిజన్ ఉపాధ్యక్షులు టి శ్రావణ్, పార్టీ నాయకులు బి మల్లయ్య, వి అంజయ్య, బి యాదగిరి, పి సునీల్, కే శంకర్, ఎం నరసింహులు, జి బిక్షపతి, టి లక్ష్మయ్య, పి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు....

# విద్యా మానసిక వికాసానికి దోహదం చేస్తే, క్రీడలు శరీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి.

## జిల్లా విద్యాశాఖ అధికారి రాజు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల అంతర్ పాఠశాలల క్రీడా సంబరాలు జెడ్పీహెచ్ఎస్ మాచారెడ్డి పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ. "విద్య మానసిక వికాసానికి దోహదం చేస్తే, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని దేశాభివృద్ధికి తోడ్పడాలి అని తెలిపారు. ఈ క్రీడా ఉత్సవాలలో అండర్%-%14 బాలురు, బాలికలు, అండర్%-%17 బాలురు, బాలికల విభాగాలలో మొత్తం 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే అండర్%-%11 విభాగంలో బాలురు, బాలికలుగా కలిపి 18 జట్లు పాల్గొన్నాయి. 100 మీటర్ల పరుగులు, షాట్‌పుట్, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో ఉత్కంఠభరిత పోటీలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్ఐ అనిల్ , మండల విద్యాధికారి సురభి దేవేందర్ రావు , వీడియో కన్వీనర్ సుంకు, జి. వెంకటాచారి , ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయలక్ష్మి , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి

**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు తేదీ ఒకటి 11 10 2025 నాడు జిల్లా కలెక్టర్ జిల్లా మల్టీ మెంబర్ చైర్మన్ పిసి అండ్ పిఎన్డిటి 29 10 2025 నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో జరిగిన పివి అండ్ పి సి డి టి చట్టం అడ్వైజర్ కమిటీ మీటింగ్లో జరిగిన చర్చలను సమీక్షించినన్నారు రాష్ట్ర టాస్క్ ఫోర్స్ కమిటీ సీఈఏ జిల్లాలో 16 10 2025 మరియు 17 10 2025 పర్యటించినప్పుడు రెండు స్కానింగ్ సెంటర్లు హాస్పిటల్ మరియు లలిత ఫ్రమ్ ఎఫ్ నిర్వహణ సరిగ్గా లేకపోవడం వలన స్కానింగ్ గదులను మూసి వేయడం జరిగింది ఇట్టి స్కానింగ్ సెంటర్స్ యొక్క స్కానింగ్ అనుమతులు జిల్లా కలెక్టర్ గారు తేదీ 3 11 2025 వరకు తాత్కాత్రికంగా రద్దు చేయమని ఆదేశాలను జారీ చేయడం జరిగినది ఎలాంటి తప్పు పునరువృత్తం చేసిన ఎడల ఆర్టి స్కానింగ్ సెంటర్ల అనుమతులను రద్దుచేసి వారిపై పిసి అండ్ పిఎన్డిటి చట్టం ప్రకారం చట్టప్రకారమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు కావున జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్స్ నిర్వాహకులు ఫ్రమ్ ఎఫ్ సక్రమంగా రాయాలని తప్పనిసరిగా పిసి అండ్ పిఎన్డిటి చట్టం నిబంధనలను నియమాలను పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల తెలియజేశారు.

# మద్యం షాపు వచ్చే, ఉపాధ్యాయ ఉద్యోగం పాయె



**మహబూబ్నగర్ నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మద్యం టెండర్లలో పాల్గొన్న మహిళ టీచర్ ఏకంగా తన ఉపాధ్యాయ ఉద్యోగమే పోగొట్టుకున్న సంఘటన మహబూబ్నగర్ లో చోటుచేసుకుంది. రాంనగర్ బాలికల పాఠశాలలో పిటిగా పనిచేస్తున్న పుష్ప మద్యం టెండర్లను పాల్గొని ధర్మపూర్ వైన్ షాపును దక్కించుకుంది. కాగా ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి టెండర్లలో పాల్గొనడం అర్హులు కాదనే నిబంధనలతో ఆమెను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ ఉద్యోగం నుండి తొలగించారు.....

# ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై సుప్రీంకోర్టును మరో 8 వారాలు గడువు కోరిన స్పీకర్



**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సుప్రీంకోర్టు విధించిన 3 నెలల గడువులో కేవలం నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను మాత్రమే విచారించిన స్పీకర్ మరో ఆరుగురు ఎమ్మెల్యేలను విచారించడానికి 8 వారాలు గడువు కోరిన స్పీకర్ సుప్రీంకోర్టులో ఇంకా అడ్మిట్ అవ్వని స్పీకర్ పిటిషన్ మరోవైపు సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం తుంగలో తొక్కి, 3 నెలల సమయం వృథా చేశారని ఆరోపించిన బీఆర్ఎస్ పార్టీ దానం నాగేందర్, కడియం శ్రీహరిలను విచారించకుండా కావాలని సాకులు చెప్తున్నారని.. అదనపు గడువు ఇవ్వకుండా, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్ పార్టీ

# నామేశ్వరాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**సూర్యాపేట, నవంబర్ 01,(అఖండ బూమి న్యూస్):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసంలో ఏకాదశి సందర్భంగా శనివారం పరమ శివునికి రుద్రాభిషేకం చేసి సుమారు 50 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం గ్రామ పురోహితులు పులి హరిప్రసాద శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాదశి పర్వదినాన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం ముక్తిదాయకం అన్నారు. కార్యక్రమం లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్













టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కులి

రాష్ట్రానికి తలమానికంగా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్క్

టూరిస్ట్ హబ్ గా నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు

దేవాదాయ ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ

**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, పార్కు కాటేజీలను శనివారం దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. తెలంగాణలోని ఒక అరుదైన పార్కును ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎకో పార్క్ వంటి ప్రాజెక్టులు కొత్త తరానికి స్ఫూర్తినందించే విధంగా ఉంటాయన్నారు. ఇది యువతీ యువకులకు ప్రకృతి ప్రేమను అలవరించడంలో దోహద పడుతుందని చెప్పారు. పార్కులో అరుదైన మొక్కలు, ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. పార్కులో ఏర్పాటు చేసిన వేదికలు, లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్స్ నిర్వహించుకునే ఫెసిలిటీలు, పచ్చదనం లాంటివి అన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయనీతెలిపారు. కుటుంబ సభ్యులతో సహ పర్యావరణాన్ని ఆస్వాదించాలనుకునే ప్రతిఒక్కరూ తప్పకుండా సందర్శించాల్సిన పార్కుగా ఇది రూపుదిద్దుకుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం లోని సుజలం,సుపాలం, మలయజ సీతలాం పదాలలో లోని ఏదీ ఒకటి అమలవుతలేదని అన్నారు. ఎకో పార్కు చెరువు డంపింగ్ యార్డ్ కావద్దన్నారు.గ్రామాలు పిలుస్తున్నాయా అనే నినాదం రావాలన్నారు.ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్యం తగ్గించాలని,పార్కు నిర్వాహకులకు సూచించారు.స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అడవి ఒక ఆస్తి, వరం అన్నారు. పార్క్ వల్ల నర్సాపూర్ కు మరింత గుర్తింపు వస్తుందన్నారు . సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి, ఆహ్లాదంగా ఉండడానికి ఈ పార్కు దోహదపడుతుందన్నారు. నర్సాపూర్ లో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ఆపి,నియోజక వర్గ అభివృద్ధి కి సహకరించని మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల పోరాట స్ఫూర్తితో అవినీతి, అసమానతలతో కూడిన ప్రస్తుత దోపిడీ వ్యవస్థను కూల్చివేద్దాం

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ పిలుపు....





**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుత దోపిడీ వ్యవస్థను కూల్చివేసి, అమరవీరులు కలలుగన్న నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించేందుకు వీర యోధులు నడిపిన మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచన మార్గంలో ప్రజలను దృఢంగా ముందుకు నడిపిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభకు ముందు పార్టీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ పార్టీ జెండాను ఆవిష్కరించగా, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను నిజం చేసేందుకు, వారు ఎత్తి నడిపించిన ఎర్రజెండా, పోరాట పందాలు మరింత సజీవంగా నిలబెట్టేందుకు పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించి, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న దోపిడి పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కంకణ బద్ధులమై ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. నవంబర్ నెలలో అనేకమంది పోరాటయోధులు, అమరవీరులు విప్లవోద్యమంలో పశువులు భాసారని గుర్తు చేశారు. ప్రజా రాజ్యాన్ని నిర్మించాలని ఉన్నత లక్ష్యమైన లక్ష్యసాధన కోసం పోరాడిన సమయంలో రాజ్యం చేతిలో, భూస్వామ్య గుండాలు, శత్రువుల దాడులలో, అనారోగ్యంతో మరణించిన, కాను సన్యాల్, కొల్ల వెంకయ్య, సత్యనారాయణ సింగ్, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల, దేవులపల్లి, పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, దొరన్న, రాయల సుభాష్ చంద్రబోస్, పైలా వాసుదేవరావు, ఎల్లన్న, పూనం లింగన్న లాంటి ఎందరో అమరవీరులు సమసమాజ నిర్మాణ ఆశయ సాధన కోసం పోరాడుతూ అమరులు అయ్యారని గుర్తు చేశారు. వారు కలలు గన్న సమసమాజ నిర్మాణ లక్ష్యం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, గడ్డం మంకయ్య, చీరబోయిన కొమురయ్య, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, నాయకులు కొమ్మిడి గోపాల్ రెడ్డి, ఆర్ ఉదయ్, ఇక్కిరి శ్రీనివాస్, తమ్మడి అంజయ్య, ఇక్కిరి బీరయ్య, కుర్రి సత్యనారాయణ, ఐల యాకయ్య, చింతకింది సిద్ధులు, కళ్లెపు నిశాంత్, తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఈ రోజు జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యక్ష సమావేశం






## ఈ నెల 15-11-2025న ప్రత్యేక లోక్ అదాలత్

**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారు ఈ రోజు జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ నెల 15-11-2025న జరగబోయే ప్రత్యేక లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు మరియు కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి-కమ్-చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికారం శ్రీమతి జి. భవాని చంద్ర అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య కూడా పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు లైజన్ అధికారులు జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో మరియు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు అధికారులకు సూచిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సయోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ సంబంధిత మరియు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. మహిళా, కుటుంబ, పొరుగు లేదా సామాజిక వివాదాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, లైజన్ అధికారి సమన్వయ బిందువుగా వ్యవహరించి కేసుల వివరాలు, పక్షాల సమాచారం మరియు కేసు స్థితి గురించి కోర్టు మరియు న్యాయ సేవా అధికారికి తక్షణం తెలియజేయాలని సూచించారు. ప్రజలకు లోకఅదాలత్ సౌకర్యాలు, ప్రయోజనాలు మరియు సయోధ్య ద్వారా లభించే న్యాయం గురించి అవగాహన కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను లోకఅదాలత్‌లో తమ కేసులు పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు. చైర్‌పర్సన్ గారు పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ మరియు ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆమె ప్రత్యేక లోకఅదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, బ్యాంకు రికవరీ మరియు ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకూ లాభదాయకం అవుతుందని, ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతియుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం మరియు నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోకఅదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు గరిష్ఠంగా సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించి లోకఅదాలత్‌కు పంపించేందుకు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా న్యాయ సేవా అధికారం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ కేసులు లోకఅదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

# పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలి





నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్): మండల విద్యాధికారి యన్. శంకర్ సార్ సదాశివపేట మండలంలోని ఎంపీపీఎస్ ఆత్మకూరు పాఠశాలను మండల విద్యాధికారి ఎన్ శంకర్ గారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.. మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రుచికరమైన మరియు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనంను తయారు చేయాలని, మధ్యాహ్న భోజనం అందించే కార్మికులు శుభ్రతతో ఉండాలని.స్కూలు ఆవరణం పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని అదేవిధంగా స్కూలు ఆవరణలో ఎలాంటి మోరికి గుంటలు నీటి గుంటలు ఉండకుండా శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని హెచ్ఎం గారికి పాఠశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులకు పఠన సామర్థ్యాన్ని పరీక్షించడం జరిగింది.

అఖండ భూమి

ఆదివారం 02-11-2025

# వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎవరు అధైర్య పడరాదని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎవరు అధైర్య పడరాదని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీన ఇంతకుముందున్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన వర్షానికి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో అతి భారీ వర్షం సంభవించి ప్రజలకు అపార ప్రాణ మరియు ఆస్తి నష్టం కలిగించిందని, పంట చేలలో ఉన్న వరి మరియు ఇతర పంటలే కాకుండా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అమ్మడం కోసం తీసుకువచ్చిన వరిధాన్యంలో 90 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పూర్తిగా కొట్టుకపోవడమే కాకుండా వేలాది మెట్రిక్ టన్నుల వరిధాన్యం అకాల వర్షానికి తడిచి రైతులకు అపార నష్టాన్ని కలిగించిందని అన్నారు. ఈ అపారనష్టం పై వెంటనే స్పందించి స్వయంగా నేనుజిల్లా కలెక్టర్ కె. హైమావతి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు మరియు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గల హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టడం జరిగిందని, అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వద్ద వరదలో గల్లంతయి మృత్యువాత పడ్డ ముగ్గురి కుటుంబాలను, మరియు అధిక వర్షాలతో మృత్యువాత పడ్డ ఎనిమిది పశువుల యజమానులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని అన్నారు. ఈనెల 31వ తేదీన రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఏరియల్ సర్వే ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో పంట నష్ట తీవ్రతను, చెడిపోయిన రహదారులను, కల్వర్టులను పరిశీలించి హనుమకొండ కలెక్టరేట్ లో అధికారులతో వరద నష్టం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో అధిక వర్షాలతో ప్రధాన రహదారితోపాటు వివిధ కాలనీలలో నిలిచిన వరద నీటితో ప్రజలు పడ్డ ఇబ్బందులు భవిష్యత్తులో కలగకుండా హుస్నాబాద్ పట్టణంలో మురుగునీరు, వరదనీరు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల రూపాయల తో డిపిఆర్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలతో 3491 మంది రైతులకు సంబంధించిన 4844 ఎకరాల్లో వరి, 393 రైతులకు సంబంధించిన 588 ఎకరాల్లో పత్తి, 32 రైతులకు సంబంధించి 51 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం కలిగిందని, వాటిలో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో 2565 మంది రైతులకు సంబంధించిన 3454 ఎకరాలలో వరి, 24 మంది రైతులకు సంబంధించిన 37 ఎకరాల మొక్కజొన్న, 290 మంది రైతులకు సంబంధించిన 454 ఎకరాల పత్తి పంట నష్టంను ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అన్నారు. వాటితోపాటు అధిక వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లను, కల్వర్టను గుర్తించి వాటి పునరుద్ధరణ పనులతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అధిక వర్షాలతో తడిసిన 100 మంది పైగా రైతులకు చెందిన 230 మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం తడువగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో తడిచిన ఆ వరి ధాన్యాన్ని మద్దతు ధరతో సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ పై జిఎస్టి విధించి, ధరలను తగ్గించాలి...




కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలి....

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్....



**ఆత్మకూర్ ఎం నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రజల నిత్యవసర ధరలకు కారణం అవుతున్న పెట్రోల్, డీజిల్ పై ప్రభుత్వాలు వసూలు చేస్తున్న 70 శాతం టాక్స్ ను రద్దు చేసి, 50 రూపాయల లోపే లీటర్ పెట్రోల్ ప్రజలకు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని పిఎస్ ఫంక్షన్ హాల్ లో (సిఐటియు నాయకులు పెండెం సత్యపాల్ నగర్లో) జరిగిన సిఐటియు 11వ మండల మహాసభకు మండల కన్వీనర్ కూరేళ్ల కిష్టయ్య అధ్యక్షత వహించారు. ముందుగా కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు వినియోగిస్తున్న అన్నింటి పైన జిఎస్టి విధించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై మాత్రం జిఎస్టి విధించలేదని గుర్తు చేశారు. పెట్రోల్, డీజిల్ పై జిఎస్టి విధిస్తే 18 శాతం వసూలు చేయాల్సి వస్తుందని భావించిన కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధించకుండా దేశంలోని ప్రజలనుండి ఆర్థిక దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డెబ్బై శాతం పన్నులు వసూలు చేస్తూ ప్రజల రక్త మాంసాలను జలగల్ల పట్టిపీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తూ వస్తుందని గుర్తు చేశారు. ఆ విధానాలలో భాగమే నూతన లేబర్ కోడ్లు అని అన్నారు. కార్మికుల రోజువారి కనీస వేతనం 178 రూపాయలు ఉంటే సరిపోతుందని కేంద్ర ఫ్లోర్ లెవెల్ మినిమం వేస్ కమిటీ ప్రకటించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కార్మికులకు కనీస వేతనం అమలు కాకపోగా, నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతూ, కార్మికులు అర్ధాకలతో అలమటించాల్సిన దుస్థితికి పాలక ప్రభుత్వాలు కారణం అవుతున్నాయని ఆరోపించారు. 2014లో ఒక బేరల్ ప్రూట్ ఆయిల్ 115 డాలర్లు ఉండగా 54 రూపాయలకు లీటర్ పెట్రోల్ కాగా, ప్రస్తుతం 65 డాలర్లకు ఒక బేరం కోడ్ ఆయిల్ దొరుకుతున్న పెట్రోల్ ధరలు మాత్రం 110 రూపాయలు వసూలు చేస్తున్న పాలక ప్రభుత్వాల ఆర్థిక దోపిడీకి ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఒకే దేశం, ఒకే పన్ను అంటూ దేశంలో అన్నింటి పైన జీఎస్టీ పెట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ పై మాత్రం ఎందుకు జీఎస్టీ పెట్టలేదని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. వెంటనే జీఎస్టీని పెట్రోల్, డిజిల్ పై విధించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అందించి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. మహాసభకు ముందు సిఐటియు పతాకాన్ని సీనియర్ కార్మికులు మేడే యాదయ్య ఆవిష్కరించారు. ఈ మహాసభలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరెళ్ళ కిష్టయ్య, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు కొంపెల్లి జ్ఞానేశ్వర్, కార్యదర్శి రాగటి శ్రీను, నాయకులు సుదగాని రమేష్, కల్వల లక్ష్మయ్య, నరసింహ, లలిత, లక్ష్మి, సైదులు, మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు....

# సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి





**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిహెచ్ సి లో శిక్షణ పొందుతున్న నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ... మీకు కళాశాలలో నిర్దేశించిన అకడమిక్ మూల్యాంకనం ప్రకారం శిక్షణ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా శిక్షణ పొందాలని తెలిపారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఫీల్డ్ ఆఫీసర్ లు రోజు అటెండర్ రిజిస్టర్ లో సంతకం పెట్టాకె ఫీల్డ్ కి వెళ్ళేలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో స్టాఫ్ మౌలిక వసతులు కొరత ఉంటే డి ఎం అండ్ ఎచ్ ఓ సంప్రదించాలని, సమయ వేళలు పాటించాలని మెడిసిన్, పరికరాలు అందుబాటులో ఉంచుకుని ప్రజలకు ఓపికగా వైద్యం చేయాలని, విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిహెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కావూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం





**చెరుకుపల్లి నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోనే కావూరు గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి ఆదేశాను సారం అనగాని శివప్రసాద్ గారి ఆధ్వర్యంలో కావూరు గ్రామ సర్పంచ్ చెల్లి జ్యోతి రవికుమార్ సారధ్యంలో పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం జరిగినది రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉండినా కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి నెల మొదటి తారీకున ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని రుజువు చేసుకుంది ఈ సందర్భంగా ఉదయాన్నే పింఛన్లు మంజూరు చేస్తున్న చెల్లి జ్యోతి రవికుమార్ వీఆర్వో ఎం శివకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ భాషితలో ఇంగ్లీష్ ఆల్గోరిథంపై శిక్షణ శిబిరం

-ఉపాధ్యాయులకు,విద్యార్థులకు, ఉద్యోగస్తులకు ఆల్గోరిథం ఉపయోగపడుతుంది..

-ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాల కిష్టారెడ్డి రెడ్డికి కృతజ్ఞతలు..

-జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పోలపల్లి సుందర్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్: 01 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో శనివారం ట్రస్మా నిజామాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్య మండలి వారి ఇంగ్లీష్ ఆల్గోరిథంపై ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. "ఇంగ్లీష్ ఆల్గోరిథం" పుస్తకం యొక్క ఉపయోగాలు, ప్రాముఖ్యత విధానాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిమ చావ్లా ఉపాధ్యాయులకు చక్కగా వివరించారు. వివరాలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి వారి వెబ్సైట్ కి వెళ్లి ఉచితంగా పిడిఎఫ్ కాపీని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం భాషిత పాఠశాల కరస్పాండెంట్, జిల్లా ట్రస్మా అధ్యక్షుడు పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు అవసరమయ్యే స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకునేందుకు ఇంగ్లీష్ అల్గోరిథం అనే చక్కని పుస్తకాన్ని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాల కిష్టారెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా రూపొందించారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని తయారుచేసిన అల్గోరిథం పుస్తకం టీచర్ హ్యాండ్ వర్క్ బుక్ టీచర్స్ కి చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు విద్య, వైద్యంలో ఆయన చూపిస్తున్న గొప్ప చొరవకు నిదర్శనంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కిష్టారెడ్డి వారి బృందం కృషితో ఎన్నో అంశాల పైన చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని, ఇలాంటి పుస్తకావిష్కరణ ఒక అద్భుత ఆవిష్కరణ అని ఆయన కొనియాడారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న తెలంగాణ ఉన్నత విద్యా మండలికి, సహచర బృందానికి ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రికార్డ్ నైస్ డే స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ప్రెసిడెంట్ శ్రీపాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి వారి ఆదేశాల మేరకు ఇట్టి కార్యాశాలలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలను అన్ని ప్రైవేట్ స్కూళ్లలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యాశాలలో పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

వైసీపీ కో ఆర్టినేటర్ ముద్రగడ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు గిరిబాబులి



**ప్రత్తిపాడు( నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని మానసిక ప్రశాంతత ఉంటుందని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. చిన్న శంకర్ల పూడిలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ పునఅభయ ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో ముద్రగడ గిరిబాబు పాల్గొని అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు గిరిబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ గణేషుల రాంబాబు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, రామిశెట్టి నాని, సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపీటీసీ పిల్లా చిన్న, దలే చిట్టిబాబు, రాసంశెట్టి రంగా తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి....

ఓటర్లను కోరిన ప్రభుత్వ విప్ బీర్ల....







**ఆలేరు నవంబర్ 1.(అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు ఖాయమైందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం నాడు ఆయన జూబ్లీహిల్స్ లోని రాజీవ్ నగర్ లో గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రతి గల్లి, ప్రతి గడప తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ ల్స్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ చూసిన నవీన్ యాదవ్ పేరును ప్రజలు పలుకుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపు ద్వారా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# పెరటికోళ్ల యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అయిలయ్య....



**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు వికారాబాద్ జిల్లా తాండరు మండలంలో మహిళలకు పెరటి కోళ్ల యూనిట్ పరిశ్రమ మహిళలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ఇందిరా మహిళ శక్తి అనే పేరుతో మహిళలకు సంబంధించి అనేక రకాల వ్యాపారాలు చేసుకొనే అవకాశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కల్పించిదని అన్నారు. ఆ సంకల్పంతోనే పెరటి కోళ్ల యూనిట్ల పంపిణీ ని చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు అవకాశంగా తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# శ్రీ బోరంచ నల్ల పోచమ్మ తల్లి దేవాలయానికి రేకుల షెడ్డు నిర్మాణం కోసం 2000/- విరాళం ఇచ్చిన దాత



**నవంబర్ 01 (అఖండ భూమి న్యూస్):** శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం, గ్రామం: బోరంచ, మం: మనూర్, జిల్లా: సంగారెడ్డి, మంజీర నది ఒడ్డున స్వయంగా కొలువుదీరిన, శక్తి స్వరూపిణి, ఆదిపరాశక్తి , శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారు ఆలయం దగ్గర రేకుల షెడ్డు నిర్మాణం కోసం దాత: మంజుల మేడమ్ , నివాసం: నారాయణఖేడ్, వాసులు %గ్రా% ఆఫీస్ ప్రభుత్వ ఉద్యోగి వారు అమ్మవారి ఆలయం రేకుల షెడ్డు నిర్మాణం కోసం తన వంతు రూ ? 2000/- విరాళం ఇవ్వడం జరిగింది, వారికి ఎల్లపుడు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ఉండాలని ఆలయ అర్చకులు సిద్ధయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వసించారు, విరాళం ఇచ్చిన దాత రాంరెడ్డి గారికి ఆలయ సిబ్బంది శేఖర్ శాలువాతో సన్మానించారు, ఇలానే ఇంకా దాతలు, భక్తులు ముందుకు వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాము, రేకుల షెడ్డు నిర్మాణం కోసం రూ?2000/- ఇచ్చిన దాత కు ఆలయ %జూ% గారు, ఆలయ చైర్మన్ ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది, భక్తులు, బోరంచ ప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు????.

# కురుమ సంఘం భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....





**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ కుర్వ (కురుమ) సంఘం భవన నిర్మాణ కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, కురుమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కురుమ సంఘం ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం, కొత్త శివకుమార్ కురుమలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దఎతున్న ర్యాలీ నిర్వహించి, బీరప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి కురుమ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# పేదరిక నిర్మూలనలో కేరళ ముందంజ....



**తిరువనంతపురం నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** తీవ్ర పేదరికం నిర్మూలించిన రాష్ట్రంగా కేరళ నిలిచినట్లు స్టేట్ ఫార్మేషన్ డే సందర్భంగా కెరళ ముఖ్యమంత్రి వినరాయి విజయం అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో ఈ ఘనత సాధించిన తొలి రాష్ట్రంగా నిలిచినట్లు చెప్పారు. 64 వేల కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం తరఫున ఆర్థిక లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ఈ ప్రకటనను జాతీయ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సభ నుండి వాకౌట్ చేసింది....

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం....

కాంగ్రెస్ నాయకుల ధీమా...





**ఆలేరు నవంబర్ 1. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీనియర్ సినీ నటులు సుమన్, నవీన్ యాదవ్ సతీమణి వర్ష తో ఆలేరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి కృష్ణానగర్, యూసుఫ్ గూడా, రహమత్ నగర్, బోరబండ డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. యువ నాయకులు నవీన్ యాదవ్ నిరంతరం ప్రజలలో ఉంటూ, ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతూ, కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేస్తున్న యువకుడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ యువకులకు అవకాశం కల్పించాలని ఉద్దేశంతో నవీన్ యాదవ్ కు ఈ అవకాశం కేటాయించాలని చెప్పారు. నవీన్ యాదవ్ నాయకుడిగా కాకముందే సేవతత్వంలో పనిచేస్తూ, ఆస్తిలలో ఏ సమస్య వచ్చినా పరిష్కారం చేస్తూ, మహిళల పట్ల అపారమైన గౌరవంతో 2000 మందికి శ్రీమంతాలు చేసిన యువ నాయకులు అని కొనియాడారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తిత్వం ఉన్న నవీన్ యాదవ్ గెలుపు ద్వారా నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మవద్దని కోరారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని ఆరోపించారు. నవీన్ యాదవ్ గెలుపు ద్వారా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఓటర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

